ANDHRA JYOTI Vijayawada Regd.No HVJ 37

Telephones: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నండూరి రామమోహనరావు

సంపుటి 18 సంచిక 141 | విజయవాడ, నవంబర్ 26 1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

123532

ఇది మీకు తెలుసా !!

మొత్తము మానవజాతి చరిత్రలో ఒకే ఒక వ్యక్తి తను దేవుని కుమారుడనని ప్రకటించి, ఈ భూమిమీద పుట్టిన శ్రీ. పురుషులయొక్క పాపములు కడిగి వేస్తానని వాగ్దానం చేసియున్నాడు. ఈ వ్యక్తియే దివ్యస్వరూపుడైన ఏసుక్రీస్తు. ఆయన అద్భుత జీవితచరిత్ర, ఆయన చేసిన మహత్తర కార్యాలు, ఆయన అమృతవాక్కులు మీరు తెలుసుకోదలచుకుంటే మీ చిరునామా మాకు తెలియజేయండి. ఓ అందమైన పుస్తకం మీకు పూర్తిగా ఉచితంగా పంపుతాము.

ఎస్. జావ్‌డేవిడ్,
పోస్టుబాక్సు-12, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.
A. M. G.

శుభాకాంక్షలు

శీతల బాధనుండి రక్షణకు వలయు ఉలెన్ రగ్గులు, ఉలెన్ స్వెట్టర్లు, ఉలెన్ షాళ్లు, ఉలెన్ కాశ్మీర్ కోట్లు, స్త్రీలకు ప్రత్యేక డిజైనులలోనూ లభించును. మరియు స్త్రీలకు అధునాతన అమెరికన్ జాకెట్, జపాన్ జాకెట్, ఆర్గండి, ఫ్యూర్ ఫిల్కా ప్రింటు చీరలు, పురుషులకు వలయు టెరిన్, టెరికాట్ సూటింగులు, వర్సింగులు మా వద్ద సరసమైన రకరకాల ధరలకు అరిదుచేసి ఆనందింపండి.

లక్ష్మీ డిపార్టుమెంట్ స్టోర్సు (మేడమీది షాపు)
బీ సెంటరోడ్ – గవర్నరుపేట – విజయవాడ-2.
ఫోన్ : 75033.

"తుపాను బాధితులను యావత్జాతి ఆదుకోవాలి"

బందరు, దివి ప్రాంతాలలో పర్యటనకై విజయవాడ వచ్చిన రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 25— ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన ఘోర విపత్తును ఎదుర్కొనడానికి జాతి యావత్తు ఒకటై నిలిచి పని చేయాలని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తిచేశారు.

ఉప్పెనకు, తుపానుకు తీవ్రంగా దెబ్బతిన్న కృష్ణా, గుంటూరు జిల్లాలలో పర్యటించేందుకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేటి ఉదయం గన్నవరం వచ్చినపుడు విలేకరులతో మాట్లాడారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో పాటు కేంద్ర ఇంధనం శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్, జనతాపార్టీ నాయకుడు శ్రీపిలూ మోడి, జనతా పార్లమెంటు సభ్యులు శ్రీ తిన్న ప్రసన్నమెహతా, శ్రీ విజయ్‌కుమార్ మల్హోత్రా, అనంతన్ వున్నారు.

ఎంతోమంది ప్రజలు చనిపోవడం, మరెన్నో వేలమంది ఇళ్ళు కోల్పోవడం విశాలప్రాంతం ధ్వంసం కావడం విచారకరమైన విషయమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు. కష్టనష్టాలకు గురైన వారందరికీ ఆయన తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం ఏవిధమైన సహాయం కావాలన్నా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా వున్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటించారు.

జాతీయావత్తు ఏకమై తుపాను దెబ్బతిన్న ప్రజలకు డబ్బు రూపేణా, వస్తువుల రూపేణా సహాయంచేయాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తిచేశారు. వారికి వెంటనే ఆహారం, మందులు, వస్త్రాలు అందజేయడం తక్షణ అవసరమని ఆయన అన్నారు.

అదే విధంగా విద్యాసంస్థలకు ఇళ్ళు నిర్మించేందుకు సహాయం చేయాలని, ఇందుకోసం ఇళ్ళసామగ్రి సేకరించి, ఆయా ప్రాంతాలలో అందుబాటులో వుంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు పర్యవేక్షణ కొనాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ కోరారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ రామచంద్రన్ ప్రత్యేక ప్రైవేటు విమానంలో నేటి ఉదయం ఇక్కడకు వచ్చినప్పుడు డాక్టర్ కె. ఎల్. రావు రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ దేవరాజు వెంకట్రావు, కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జి. రాజారాం, న్యాయశాఖ మంత్రి శ్రీ ఆసిఫ్‌పాషా, లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ గోడె మురహరి, జనతా పార్టీ నాయకులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, గొతు లచ్చన్న, ఎం. వి. ఎస్. సుబ్బరాజు, సుంకిరత్నయ్యనారాయణ, టి. ఎస్. సదాలక్ష్మి, యలమంచిలి శివాజి తదితరులు స్వాగతం పలికారు.

అల్పహీనవర్గాలకు చెందిన ప్రజలు పలువురు విమానాశ్రయానికి వచ్చి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు స్వాగతం పలికారు. రక్షణ మంత్రికి స్వాగతం పలికేందుకు ఎయిర్ మార్షల్ రణధీర్‌సింగ్ కూడ గన్నవరం వచ్చారు

తుపాను వచ్చి వెళ్ళి కొన్ని రోజులు గడిచినా ఇప్పటికీ గుంటూరు నల్లచెరువులో నీళ్ళలో తేలియాడుతున్న గృహాలు

"సైన్యం సహాయాన్ని ముఖ్యమంత్రి కోరలేదు"

కావాలంటే శవాల తొలగింపుకు ప్రత్యేక సిబ్బందిని పంపి వుండేవారమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 25 — తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు సైన్యం సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరలేదని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఆస్తి పాణనష్టాలు సంభవించినట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వాలు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ నష్టం ఎంతో తీవ్రంగా జరిగిన దృష్ట్యా పరిస్థితిని అధిగమించడానికి కేవలం ప్రభుత్వంకన్నా మాత్రమే చాలదని ఆయన పేర్కొన్నారు

రక్షణ మంత్రి దృష్టికి తేగా, అది అందరూ చేయగల పనికాదని చెబుతూ ఆ విషయం కూడా చెబితే మేము అందుకు పేరే సిబ్బందిని పంపేవారం కదా అని అన్నారు

అందుకు బదులుగా ఆయనే మొదట సైన్యం వద్దని తిరస్కరించారని, ఇది నిజం కాదా? అని రక్షణ మంత్రి ప్రశ్నించారు. ఇప్పుడైనా శవాల తొలగింపుకు సైన్యం సిద్ధంగా వున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, నన్ను ఎందుకు క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు అని ఆయన కోపంతో అన్నారు

పోలీసులు చేయని పనిని సైనికులు ఎలా చేయగలరని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రశ్నించారు. పోలీసులు ఏమి చేస్తున్నారు. శవాలను తొలగించవలసిందని ఆయన వారిని అడిగారా? పోలీసు కానిస్టేబుల్స్ కాని, సబ్‌ఇన్‌స్పెక్టర్లు కాని ఆ పని చేయడానికి సిద్ధంగా వున్నారా? అని రక్షణ మంత్రి ఆగ్రహంతో ప్రశ్నించారు.

అసలు ఇంతవరకు ఉప్పెన దెబ్బతిన్న గ్రామాలను మీరు చేరుకోగలిగారా? అని కూడా ఆయన ప్రశ్నించారు. ప్రక్కన నేవున్న జనతాపార్టీ నాయకుడు శ్రీ యలమంచిలి శివాజీ అసలు ముఖ్యమంత్రి అక్కడికి వెళ్ళలేదని, రాష్ట్రంలోకి కలిసి మాత్రం అసెంబ్లీకి వెళ్ళారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కాని ఆయనకాని ఇంతవరకు ఆ గ్రామాలకు వెళ్ళలేకపోయారని, సైనికులను వెళ్ళమని ఆయన అడుగుతున్నారని శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు

సైన్యం తమ ప్రాణాలకు ఇతరత్రా సత్యానంతర పనులను ఎవరు అందిస్తున్నారని ఆయన అన్నారు. హెలికాప్టర్లు ఎన్నెన్నార్లు వీటిని చేరవేశాయో అడగండి! ఈ పనులు చేస్తున్నది ఆయన మనుషులా, సైనికులా అని ఆయన అన్నారు



"దిగడం రాని వాడివి చెట్టు ఎలా ఎక్కావు?"
"నేను ఎక్కలేదు, గాలికి ఎగిరివచ్చి పడ్డాను!"

తుపాను దెబ్బతిన్న ప్రాంతాలకు నూరు సైనిక శకటాలు

మద్రాసు, నవంబర్ 25— ఆంధ్రప్రదేశ్‌లో [illegible] పనులు చేయడానికి మద్రాసు సైనిక శకటాలను తుపానులో వినియోగించే 12వాహనాలను గుంటూరు, కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలకు పంపిస్తున్నట్లు రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సహాయ కార్యక్రమాలకు ఆ జిల్లాలలో ఇప్పటికే 250 మంది సైనికులను దని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

పశ్చిమ జర్మనీ రెడ్‌క్రాస్ సంస్థ ఒక విమానంలో పరిపాలను ఇండియాకు పంపినది ప్రాణ్సు ఏడు టన్నుల మేరకు ఆహారం పంపుతున్నదని రెడ్‌క్రాస్ సొసైటీ విదేశ ప్రధాన కార్యాలయం తెలియచేసింది

ఆస్ట్రేలియా, కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్, జపాన్, స్వీడన్, న్యూజిలాండ్, నార్వే, నెదర్లాండ్స్, బ్రిటన్‌లు ప్రధానంగా సగదు రూపంలో ఈ సహాయాన్ని అందజేశాయి

123 దేశాల రెడ్‌క్రాస్ సంస్థల కార్యకర్తలు తమ ఉన్నతాధికారి బార్బేకు చెందిన ప్రైవేటు కిలెను తుపాను ప్రమాదానికి గురైన ప్రాంతానికి పంపారు.

శ్రీ గోడె మురహరి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 25— దక్షిణ భారతదేశంలో తుపాను బాధితులకు ద్రవ్యరూపంలో ఇతరవిధాలా సహాయపడేందుకు ముందుకు రావలసిందిగా లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. మురహరి విన్న అన్ని స్వచ్ఛంధ సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఆస్తి పాణనష్టాలు సంభవించినట్లు ఆయన తెలిపారు

ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వాలు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ నష్టం ఎంతో తీవ్రంగా జరిగిన దృష్ట్యా పరిస్థితిని అధిగమించడానికి కేవలం ప్రభుత్వంకన్నా మాత్రమే చాలదని ఆయన పేర్కొన్నారు

పశ్చిమ జర్మనీ

బాన్, నవంబర్ 25— ఇండియాలో ఇటీవల సంభవించిన తుపాను బాధితులకు సహాయార్థం పశ్చిమ జర్మనీ ప్రభుత్వం 20 లక్షల మార్కులు కేటాయించింది. ఇందులో సగం మొత్తాన్ని నూటిగా భారత ప్రభుత్వానికి పంపుతాడు మిగతా సగాన్ని బాన్ ప్రభుత్వం రెడ్‌క్రాస్ సంస్థతో సహా మూడు ప్రయివేటు జర్మనీ సహాయ సంస్థలు వినియోగిస్తాయి

డచ్ విదేశాంగమంత్రి సంతాపం

హేగ్, నవంబర్ 25— ఇండియాలో ఇటీవల సంభవించిన తుపానులో వేలాది మంది మరణించినందుకు తాము ప్రగాఢమైన సానుభూతి వ్యక్తం చేస్తూ డచ్ విదేశాంగ మంత్రి మార్క్ వాన్‌నెర్ స్టోయర్ భారత ప్రభుత్వానికి ఒక సంతాప సందేశం పంపారు

తుపాను బాధితులకు 12 దేశాల రెడ్‌క్రాస్ సంస్థలచే 41 లక్షల మేరకు సహాయం

జనీవా, నవంబరు 26—ఆంధ్రప్రదేశ్‌లో గత శనివారం సంభవించిన తుపాను బాధితులకు 12 దేశాలలోని రెడ్‌క్రాస్ సొసైటీలు డబ్బు ఆహారం, ఔషధాల రూపంలో దాదాపు 41 లక్షల 40 వేల 500 రూపాయల విలువగల సహాయాన్ని అందజేసినట్టు రెడ్‌క్రాస్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

పశ్చిమ జర్మనీ రెడ్‌క్రాస్ సంస్థ ఒక విమానంలో పరిపాలను ఇండియాకు పంపినది ప్రాణ్సు ఏడు టన్నుల మేరకు ఆహారం పంపుతున్నదని రెడ్‌క్రాస్ సొసైటీ విదేశ ప్రధాన కార్యాలయం తెలియచేసింది

ఆస్ట్రేలియా, కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్, జపాన్, స్వీడన్, న్యూజిలాండ్, నార్వే, నెదర్లాండ్స్, బ్రిటన్‌లు ప్రధానంగా సగదు రూపంలో ఈ సహాయాన్ని అందజేశాయి

123 దేశాల రెడ్‌క్రాస్ సంస్థల కార్యకర్తలు తమ ఉన్నతాధికారి బార్బేకు చెందిన ప్రైవేటు కిలెను తుపాను ప్రమాదానికి గురైన ప్రాంతానికి పంపారు.

శిశు సంక్షేమ సంస్థచే 12 వేల దుప్పట్ల కొనుగోలు

జనీవా నవంబరు 25— ఇండియాలో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలకు పంపడానికి ప్రపంచ శిశు సంక్షేమ సంస్థ 12 వేల దుప్పట్లను, పెక్కు ఔషధాలను కొనుగోలు చేస్తున్నట్టు ఇక్కడ ప్రకటించారు

కలరా వ్యాధి విరోధానికి పనికి వచ్చే ఔషధాలను పెద్దఎత్తున కొనుగోలుచేశారు. న్యూఢిల్లీ మద్రాసులోని ప్రపంచ శిశు సంక్షేమ సంస్థ ప్రతినిధులకు 25 వేల డాలర్ల విలువను సమకూర్చడంతో పాటు సమితి సహాయసంస్థ మరి 20 వేల డాలర్ల సహాయం అందజేసింది.

ప్రపంచ శిశు సంక్షేమ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు హెనీలా బాసీ గత రాత్రి మరి 150 వేల డాలర్లు కేటాయించారు.

అనకాపల్లి, యలమంచిలి తాలూకాలలో లక్ష ఎకరాలలో పంట నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 25 — అనకాపల్లి తాలూకాలో 40 వేల ఎకరాలలో వరి పంట, 20 వేల ఎకరాలలో చెరకుపంట దెబ్బతిన్నాయని, యలమంచిలి తాలూకాలో 30 వేల ఎకరాలలో వరిపంట 16 వేల ఎకరాలలో చెరకు పంట దెబ్బతిన్నాయని ఆ తాలూకాలలో పర్యటించిన సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ బట్టం శ్రీరామమూర్తి మొన్న ఇక్కడ తెలియజేశారు. ఏటికొప్పాక గ్రామంలో 340 ఇళ్ళు కూలిపోయాయని, తువిలో పూరిళ్ళలో 90 శాతం నాశనమయ్యాయని బోడపరం తాలూకాలో 250 పశువులు మరణించాయని. అధికారులు పెద్దఎత్తున సహాయకార్యక్రమాలు అమలు జరుపుతున్నారని మంత్రి చెప్పారు ఆరోగ్య శాఖాధికారులు కలరా నివారణకు మాత్రమే దు వేస్తున్నారని కూడా తెలిపారు. "చెప్పొప్పి" అనే ప్రమాదకరమైన వ్యాధి పోకకుండా పశువులకు కూడా ఇంజక్షను ఇస్తున్నారని ఆయన చెప్పారు తుపాను బాధితుల సహాయ కార్యక్రమాలకు తొట్టెడవలసిందిగా మంత్రి శ్రీ శ్రీరామమూర్తి సేవా సంస్థలకు విజ్ఞప్తి చేశారు

3 కోట్ల సహాయానికై జనతా నాయకుల విజ్ఞప్తి

విశాఖపట్నం జిల్లా అనకాపల్లి, యలమంచిలి, చోడవరం, మాడుగుల తాలూకాలలో ఒక లక్ష ఎకరాలలో వరిపైరు, చెరకు పైరు దెబ్బతిన్నాయని వి. ఈ నాలుగు తాలూకాలలో తుపాను వల్ల దెబ్బతిన్నవారి సహాయార్థం మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కావన మండలి సభ్యుడు శ్రీ వి. వి. చలపతిరావు విశాఖ ఎమ్మెల్యే జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వీరిద్దరూ ఈ నాలుగు తాలూకాల్లో తుపానుకు దెబ్బతిన్న ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. తుపాను దెబ్బతిన్న గ్రామాలలో గంజి కేంద్రాలు ప్రారంభించాలని, అంటు వ్యాధుల నివారణ కవసరమైన మందుల కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని భూమి తనఖా బ్యాంకు లిచ్చిన అప్పుల వసూళ్ళను, భూమి శిస్తు వసూళ్ళను నిలిపివేయాలని, వ్యవసాయ కూలీలకు పేదలకు రోజుకు రెండు కిలోల బియ్యం ఉచితంగా ఇవ్వాలని వారు కోరారు.

ఇండియా, ఆస్ట్రేలియాల సహకారం

న్యూఢిల్లీ, నవంబర్ 25— ఇండియా, ఆస్ట్రేలియాలు కలసి మూడవ దేశంలో మైనింగ్ భారీ ఇంజనీరింగ్ పరికరాలకు సంబంధించిన పరిశ్రమలు నెలకొల్పడానికి గల అవకాశం గురించి భారతీయ పారిశ్రామికులతో ఆస్ట్రేలియా ప్రతినిధివర్గం చర్చలు జరుపుతున్నది.

ప్రాథమిక హక్కులనుంచి ఆస్తి హక్కు తొలగింపు సమస్య

లోక్ సభలో న్యాయశాఖ స్టేట్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 25— రాజ్యాంగంలోని ప్రాథమికహక్కుల నుంచిఆస్తి హక్కు తొలగిస్తామని ఎన్నికల ప్రణాళికలోచేసిన వాగ్దానానికి జనతాపార్టీ కట్టుబడి వుంటుందని న్యాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ నరసింగ్ లోక్ సభలో చెప్పారు.

వ్యాయస్థానాలలో సవాలుచేయ వీలున్న ఏ ఇతర హక్కు మాదిరిగానే ఆస్తిహక్కు వుండాలని జనతా పార్టీ కోరుతున్నదని ఆయన చెప్పారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వాయలార్ రవి ప్రతిపాదించిన అవధికార తీర్మానంపై చర్చలో జోక్యం కలిగించుకొని శ్రీ నరసింగ్ ఆ విషయం చెప్పారు.

తీర్మానంలో కోరినట్టుగా రాజ్యాంగంలో సవరణ కల్పించడంగాని, ఒకేవిధమైన కనీస వేతనం కల్పించడం కాని సాధ్యం కాదని, అందుకు అవకాశం కూడా లేదని మంత్రి చెప్పారు

గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ప్రభుత్వం యిస్తుందని సభ వారికి ఆయన హామీఇచ్చారు. గ్రామీణప్రాంతాల అభివృద్ధికి సమైక్య పథకం రూపొందించబోతున్నట్టు శ్రీ నరసింగ్ తెలియజేశారు.

మంత్రి సమాధానం చెప్పిన తరువాత శ్రీ రవి తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు

వివిధ తరగతుల ప్రజలు అప్పుడప్పుడు ఎన్నికల సంస్కరణల గురించి చేస్తున్న పెక్కు ప్రతిపాదనలను ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ చెప్పారు. ఆ ప్రతిపాదనలను ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఆ ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత ప్రభుత్వం తన ప్రతిపాదనలను రూపొందిస్తుందని, ఆ ప్రతి పాదనలపై ఇతర పార్టీలతో చర్చలు జరుపుతుందని, అందువల్ల ఎన్నికల వ్యవస్థను సాధ్యమైనంత మేరకు ఉత్తమంగా సంస్కరించడానికి వీలుకలుగుతుందని శ్రీ శాంతిభూషణ్ చెప్పారు.

సాహస బాలుని బలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, నవంబరు 25 — తుపాను ప్రమాదానికి గురయిన కుటుంబ సభ్యులను రక్షించబోయి తన ప్రాణాలను ధారపోసిన విద్యార్థి విషాదగాథ వెలియచ్చినది

గుంటూరు జిల్లా దాచేపల్లి ఆర్ట్స్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న ప్రకాశం జిల్లా మద్దిపాడు నివాసానికు చెందిన 18 సంవత్సరాల వయస్సు కలిగిన శ్రీ సుబ్బారావు కాలేజి ఎదుట పూరిగుడిసెలో నివసిస్తున్న షేక్ బుజాని ఇల్లు కూలిపోగా అందులో వున్న కుటుంబసభ్యులను రక్షించడానికి వెళ్ళి ఇంట గోడ కూలి అతనుపై పడ్డాడు

ప్రమాదంలో ఇరుక్కున్న కుటుంబ సభ్యులు ముగ్గురూ మరణించారు.

సుబాని మాత్రం తప్పించుకున్నాడు

శాంతియుతంగానే చైనాతో సరిహద్దు వివాదం పరిష్కారం

—ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 25—ఉభయదేశాల మధ్య సరిహద్దు వివాదం పరిష్కారం అయ్యేవరకు ఇండియా-చైనాల మధ్య పూర్తి అవగాహన వుండడం సాధ్యంకాదని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు.

1962లో జరిగిన వివాదం ఫలితంగా మన భూభాగం కొంత చైనా స్వాధీనంలోకి పోయిందని, అది పరిష్కారం అయ్యేవరకు ఉభయ దేశాల మధ్య పూర్తి అవగాహన వుండడం సాధ్యంకాదని. అయితే ఆ సమస్యను యుద్ధంద్వారా పరిష్కరించుకోవాలని తాము కోరడం లేదని, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరుతున్నామని శ్రీ దేశాయ్ జపాన్ వార్తా సంస్థకు మొమియూరి షిమ్‌బన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు

ఇండియా-చైనాల మధ్య సంబంధాల గురించి ఎమి చర్చలు జరిపిస్తున్నారని అడిగిన ప్రశ్నకు తరువాతచర్య తీసుకోవలసింది చైనా అని శ్రీ దేశాయ్ అన్నారు.

ఎప్పుడైనా ఉమ్మడి విషయాల చర్చలకు భారత దేశం సిద్ధమని మరొక ప్రశ్నకు సమాధానంగా ప్రధాని చెప్పారు "ఎవరినీ మేము శత్రువులుగా చూడం మమ్మల్ని శత్రువులుగా చూడే వారిని కూడా తాము శత్రువులుగా పరిగణించనని" శ్రీ దేశాయ్ వివరించారు

పాకిస్తాన్‌లోని రాజకీయ పరిస్థితిపై వ్యాఖ్యానించమని కోరగా, ఏ ఇతర దేశ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం తమకు ఇష్టంలేదని చెప్పి, వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు

శాంతియుత ప్రయోజనాలకోసం అణు పరీక్షలు అవసరం లేదని చెప్పి అణు పరీక్షలపై ప్రభుత్వ విధానాన్ని వివరించినట్టు అన్నారు.

అర్జెంటీనాలో భూకంపం 70 మంది మృతి

బ్యూనోస్‌ఎయిర్స్, నవంబరు 25— అర్జెంటీనా పశ్చిమ రాష్ట్రమైన బాన్ జువాన్‌లో సంభవించిన భూకంపంలో మరణించిన వారి సంఖ్య 70కి పెరిగింది. ఈ భూకంపంవల్ల 254 మంది గాయపడినట్టు ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు

చిలీ, ఉరుగ్వే, బ్రెజిల్‌లో 90 శాతం పాటు భూమి కంపించింది.

శ్రీకాకుళం జిల్లాలో వరదలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పార్వతీపురం, నవంబరు 25— శ్రీకాకుళంజిల్లా పార్వతీపురంలో, తాలూకాలను మొన్నటి తుపానుకు 24 గంటలు ఎన్నడు కురవని విధంగా భారీవర్షాలు కురిశాయి.

ఒరిస్సా కొండలలో కూడా ఈ వర్షాలు అధికం కావడంవల్ల నాగావళి జంఝావతి, వరహాలుగెడ్డ మొదలైన నదులు పొంగి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి

పార్వతీపురం పట్టణం ప్రక్కగా ప్రవహిస్తున్న వరహాలుగెడ ఉరుకుప్పు వరకుప్పు ప్రొక్కొచ్చి వరివర పొలాలప్పింటలని ముంచేస్తుంది రైల్వేకు నీడుతాకి కనుచూపుమేర అంతా జలమయమయ్యింది

పంపు ప్రాంతంలో వున్న హరిజనుల కాలనీలోకి నీరు ప్రవహించి చాలా కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు

పెద్దగా ప్రాణనష్టం జరగకపోయినప్పటికీ జలమయమై నందున 12 గంటలపాటు రాకపోకలు బాగా అంతరాయం కలిగినది

పంట పొలాలలో నీరు ఇంకా బాగా ప్రవహిస్తూనే వున్నది పంట నష్టం బాగా జరిగినట్టు అంచనా.

వేగావతి నదికి ఉధృతంగా వరదలువచ్చి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

పాలూరు మరియు ప్రజలకు ఇతరప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి ఎక్కువులు చాలా వరకు వరదలో కొట్టుకుపోయాయి. పంట పొలాలను చాలా ప్రాంతంలో వరద నీరు ముంచివేసినట్టు, నష్టం చాలావరకు జరిగినట్టు వార్తలు అందుతున్నాయి.

రోడ్ బ్రిడ్జి వరద తాకిడికి బీటలు పడి పట్టు తెలుస్తున్నది.

పార్వతీపురం ఎపికలెక్టరు పల్లపు ప్రాంతాలలో నిర్వాసితులయిన ప్రజలకు సహాయక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పార్వతీపురం–ఒరిస్సా సరిహద్దు అలమండపల్లి జంఝావతి నదిలో మొన్న ఒరిస్సా హారెస్టు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటికి చెందిన లారీ రెండు మైళ్ళ దూరం వరకు కొట్టుకొనిపోయిన సంఘటన తెలియచ్చినది.

ఇండియాచే ఆరు వికెట్లకు 223 పరుగులు

బ్రిస్బేన్ నవంబరు 25— ఇండియా క్వీన్స్‌లాండ్‌ల మధ్య ఇక్కడి జరుగుతున్న నాల్గు రోజుల క్రికెట్ టోటీలో నేటి విరామ సమయానికి ఇండియా ఆరు వికెట్లు నష్టానికి 223 పరుగులు చేసింది.

ధారాళంగా కెప్టెన్ బేడీ టాస్ గెలుచుకొని బ్యాటింగ్ ప్రారంభించారు అయితే క్వీన్స్‌లాండ్ బౌలర్స్ ధాటికి ఇండియా తట్టుకోలేకపోతున్నది

పాస్టు బౌలర్ థామ్సన్ 69 పరుగులకు మూడు వికెట్లు నష్టపరిచారు.

ఉత్తర మద్రాసులో కొట్లాటకు దిగిన జాలరులను చెదరగొట్టడానికి 144 సెక్షన్ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

తమిళనాడులో రాష్ట్రపతి

తుపానుకు గురయిన ప్రాంతాల సర్వే

మద్రాస్, నవంబరు 25— రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు భారత వైమానికదళ విమానంలో బయలుదేరి తమిళనాడులోని తిరుచిరాపల్లి, మదురై, తంజావూరు జిల్లాలలో తుపానుకు గురియైన ప్రాంతాలను విమానం ద్వారా పరిశీలించడానికై వెళ్ళారు

రాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రభుదాస్ పట్వారీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్, కేంద్రవ్యవసాయమంత్రి శ్రీ ఎస్. ఎస్. బర్నాలా, తమిళనాడు జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. లక్ష్మణన్, రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఆర్. కె. నటరాజన్ కూడా ఆయన వెంట వున్నారు.

అంతకుముందు శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నరు, ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. కార్తికేయన్ తదితర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

జాతీయ విపత్తు-4

ఇది వాదోపవాదాలకు సమయంకాదు. రాజకీయ, తదితర వివాదాలకు, విభేదాలకు ఈ సమయంలో చాపు లేదు.

అన్ని విభేదాలకు అతీతంగా అందరు తుపాను బాధితులకు ఓపిన మేరకు సహాయం చేయవలసిన సమయం ఇది. వృథా వివాదాలవైపు దృష్టి మరలించక ఏకాగ్రమనస్కులై అధికారులు, అనధికారులు సహాయ కార్యక్రమాలను నిర్వర్తించవలసిన సమయం ఇది.

అయితే, ఇంతమాత్రాన జరుగుతున్న పనులలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వాటిని ప్రేలెత్తి చూపించరాదని అర్థం చేసుకోరాదు. పహేతుకంగా, సహృదయంతో చేసిన విమర్శను సహించలేకపోతే మన లోపాలు మనకు తెలియవు. అసలు పరిస్థితి ఎరుకపడదు. అందువల్ల సహృదయంతో, సహాయపడే దృష్టితో ఎవరు ఎట్టి లోపాలను పేర్కొన్నా వాటిని గమనించాలి. స్నేహితుడైనవాడి ముఖ్య కర్తవ్యాలలో ఒకటి అవసరమైన సందర్భాలలో అప్రియ సత్యాలను చెప్పగలగడం.

ఏమైనా, ఇప్పుడు తుపాను, ఉప్పెన బాధితులకు సహాయ చర్యలు భారీ ఎత్తున ప్రారంభమై, చురుకుగా జరుగుతున్నట్టు తెలియవస్తున్నది. సైన్యం కూడా రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్నది. శవాల, పశు కళేబరాల తొలగింపు, పారిశుధ్యపు పనులు, వైద్య పదుపాయ కల్పనవంటి చర్యలు బాగా కొనసాగుతున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్ర కోస్తాలో తుపాను కల్పించిన బీభత్సాన్ని స్వయంగా కళ్ళారా తిలకించి వెళ్ళారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సహాయ కార్యక్రమాలను ప్రశంసించారు. అదే సమయంలో అవి కొంత ముందు ప్రారంభమై వుంటే సంతోషించేవాడినని చెబుతూ రెండు మూడు రోజుల తర్వాత ఎటువంటి ఫిర్యాదుకు అవకాశం లేని విధంగా సహాయ కార్యక్రమాలు అమలుకావాలని ఆదేశించారు. అప్పుడు అవసరమైతే కేంద్రం జోక్యంచేసుకోగలదని హెచ్చరించారు. రాష్ట్రపతి హెచ్చరికను మన అధికారులు ఒక ప్రతిష్ఠా సమస్యగా, సవాలుగా పరిగణించి ద్విగుణీకృతోత్సాహంతో సహాయ చర్యలు సాగించగలరని ఆశించాలి.

రాష్ట్రపతి తమ పర్యటన సందర్భంలో కొన్ని అమూల్య సూచనలు చేశారు. వాటిలో ఒకటి—దివి తాలూకా సముద్ర తీరంలోని ప్రతి గ్రామంలో తుపాను సమయంలో తలదాచుకొనడానికి ఒక్కొక్క భవనం చొప్పున నిర్మించాలన్నది. భావదేవరపల్లిలో ఒక భవనం ఎందరికో ప్రాణరక్షణ కల్పించిన ఉదంతాన్ని బట్టి ఇది అవశ్యం పాటించదగిన సూచన.

ఈ సందర్భంలో మరికొన్ని దీర్ఘకాలిక చర్యలకు సంబంధించిన సూచనలు కూడా వినవస్తున్నాయి. అక్టోబరు, నవంబరు నెలలు — అందులోను ముఖ్యంగా నవంబరు నెల — తూర్పు కోస్తాకు తుపాను సీజన్‌గా పరిణమిస్తున్నాయి. పంటలు చేతికి వచ్చే తరుణంకూడా ఇదే అయినందున తుపానులు వచ్చి సర్వస్వాన్ని పొట్టన పెట్టుకొనిపోవడం జరుగుతున్నది. అందువల్ల మన కోస్తా జిల్లాలలో వరి సాగు సీజన్‌లో—నాట్లు, కోతలు మొదలైన వాటి విషయంలో—తగు మార్పులుచేయడం అవసరంగా కనిపిస్తున్నది. ఈ మార్పులు ఎంత వరకు ఆచరణ సాధ్యమో, ఈ వ్యవసాయ కార్యక్రమాన్ని ఏ విధంగా పునర్వ్యవస్థీకరించాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వాతావరణ శాస్త్రజ్ఞులు పరిశీలించడం, వారి సలహాలనుబట్టి ప్రభుత్వం, ప్రజలు తగు చర్యలు గైకొనడం అవసరం.

వరద వచ్చినప్పుడో, దుర్భిక్షం తొంగిచూచినప్పుడో పంటల భీమా పథకం గురించి ప్రకటనలు చేయడం పరిపాటి అయిపోయింది. అలా కాక ఈ విషయంలో నిర్దిష్టమైన నిర్ణయాన్ని తీసుకుని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులను ఆదుకొనడానికి, వారికి వేసులుబాటు కలిగించడానికి ఏదో రూపంలో పంటల భీమా పథకాన్ని అమలు జరపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.

వాతావరణ శాస్త్రం ఈ రోజులలో ఎంతగానో అభివృద్ధి చెందింది. ఒకప్పుడు వాన రాకడ, ప్రాణ పోకడ తెలియదన్నది సామెత. కాని, ఇప్పుడు ప్రాణపోకడ విషయం ఏమైనా, వాన రాకడను మాత్రం ఖచ్చితంగా చెప్పగలుగుతున్నారు. ఆంధ్ర కోస్తాను గత శనివారంనాడు తాకిన తుపాను గురించి వాతావరణ పరిశోధన కార్యాలయాలు చాలా ముందుగానే హెచ్చరించాయి. ఆ హెచ్చరికను రేడియోలో పదేపదే వినిపించారు కూడా.

అయితే, తుపాను లేదా మరొక ఉపద్రవం రాబోతున్నదని తెలుసుకున్నంత మాత్రాన ఏమిప్రయోజనం? అలా తెలుసుకుని, దానికి తగినట్టు ముందు జాగ్రత్తలు గైకొన్నప్పుడే, వాతావరణ శాస్త్రజ్ఞుల హెచ్చరికలకు సాఫల్యం. మన కుతూహలాన్ని తీర్చడంకోసం కాదు గదా వాతావరణ కార్యాలయాలు హెచ్చరికలుచేసేది? ఇకనుంచి అయినా, హెచ్చరిక తీవ్రతనుబట్టి ప్రభుత్వాధికారులు ముందు జాగ్రత్తలు గైకొనాలి.

ఇవి దీర్ఘకాలిక చర్యలు. కాగా ఇప్పుడు దృష్టిని కేంద్రీకరించవలసింది తక్షణ సహాయ చర్యలపై. రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ శుక్రవారంనాడు గన్నవరం విమానాశ్రయంలో విజ్ఞప్తి చేసినట్టు యావత్తు భారత జాతి తుపాను బాధితుల సహాయానికి దీక్ష వహించాలి. కాని, కొందరు ఇప్పటికే పేర్కొన్నట్టు ఆంధ్రకోస్తాకు సంభవించిన విపత్తు తీవ్రతను గురించి ఇప్పటికికూడా మొత్తంపై సరైన అవగాహన కలగలేదేమోనని అనుమానించవలసి వస్తున్నది. ఇందుకు ఒక విషయాన్ని ఇక్కడ ఉదాహరించగోరుతున్నాము. గురువారంనాడు లోకసభలో ఆంధ్ర తుపానుపై చర్చ జరిగినప్పుడు సభలో సుమారు 40 మంది సభ్యులు మాత్రం వున్నారట! రాజ్యసభలో హాజరైనవారి సంఖ్య 30 కూడాలేదట!!

ఆత్మపరీక్షణ

"సాహిత్యంలోను, కళలలోను విఫలురైనవారే విమర్శకులుగా తయారవుతారు."

—డిస్రాలి

ప్రధాని కృష్ణాజిల్లా పర్యటనకై జనతాపార్టీ నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 25— ఇటీవల తుపానులో వేలాదిమంది మరణించి, కోట్లాది రూపాయలనష్టం చేకూరినందువల్ల ఏర్పడిన పరిస్థితి వ్యయంగా సమీక్షించి తగు సహాయం చేయడానికై సత్వరమే కృష్ణా జిల్లాలో పర్యటించవలసిందిగా జిల్లా జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ చంద్రశేఖరపతి పట్టణ జనతా పార్టీ కన్వీనర్ శ్రీ చింతలపల్లి అప్పయ్య శ్రీ వై. వి. హనుమంతరావులు ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌కి విజ్ఞప్తి చేశారు

వీరు ఈ మేరకు ప్రధానికి ఒక టెలిగ్రాం పంపించారు. సహాయ చర్యల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం మందకొడిగా వ్యవహరించడంవల్ల వీరు విచారం వెలిబుచ్చారు.

కర్షకులకు కన్నీటిని మిగిల్చిన వైపరీత్యం

మొన్నటి తుపాను తాకిడికి అత్యంత తీవ్రంగా గురి అయిన కృష్ణా, గుంటూరు జిల్లాలలో నే దాదాపు రెండు వందల కోట్ల రూపాయల మేరకు ఆహార, వాణిజ్య పంటలకు నష్టం సంభవించినట్టు, సాధారణ దిగుబడి ఆధారంగా వేసిన అంచనాలు తెలుపుతున్నాయి.

1975 – 76 లెక్కల ప్రకారం మొత్తం 11.13 లక్షల హెక్టార్లలో ఆహార ధాన్యాలు సందించగా 13.69 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ప్రతిసారి ఖరీఫ్‌సీజన్‌లో ఇందులో 2/3 వంతు దిగుబడి సాధారణంగా వస్తుంది. ఈ ఏడాది పంటదిగుబడి క్రిందటి సంవత్సరం మాదిరిగానే వుంటుందని అంచనాల ఆధారంగా తుపాను సంభవించే సమయానికి 9.12లక్షల టన్నుల ఆహార ధాన్యాల పంట మీద ఉన్నట్టు లెక్క కట్టడం జరిగింది. ఇందులో పగం పరి కాగా, మిగతా పగం తొన్న, పజ్జ, గోదుమ, మొక్కజొన్న రాగి తదితర చిరు ధాన్యాలు

మొన్నటి తుపానులో ఈ రెండు జిల్లాలలో ఆహార ధాన్యపు పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయినట్టయితే పగటువ క్వింటాల్ బియ్యం రెండు వందల రూపాయల లెక్కన నష్టపోయి వరి విలువ దాదాపు వందకోట్లకు చేరుకొంటుంది. మిగతా దాదాపు 4.13 లక్షల టన్నుల ఇతర ఆహారధాన్యాలుపగటున క్వింటాల్‌కు వంద రూపాయల ప్రకారం 40 కోట్లరూపాయల ఖరీదవుతాయి.

1975-76లో ఈ రెండు జిల్లాలలో మొత్తం 105 లక్షల బేళ్ళపత్తి 145 టన్నుల బెల్లం దిగుబడికి సరిపడినంత చెరకు, 16,587 టన్నుల పొగాకు, యాభై వేల టన్నుల ఎండు మిరప కాయలు 14 వేల టన్నుల వనుపు, 19,201 టన్నుల అరటిపళ్ళు ఉత్పత్తి అయ్యాయి. ఈ వాణిజ్య పంటలన్నిటి మొత్తం విలువ 50 కోట రూపాయలని అంచనా వేయడం జరిగింది. మిగతావండ్లు, కూరగాయల పంటలను పరిగణనలోనికి తీసుకోవడం జరగలేదు.

ఇలాంటి తుపానులలో పెద్ద ఎత్తున పశునష్టం కూడా సంభవిస్తుంది

ఈ రెండు జిల్లాలలో 1.68 లక్షల ఆవులు, ఎద్దు. 4.55 లక్షల గేదెలు, దున్నలు, 3.56 లక్షల గొర్రెలు, 2,47 లక్షల మేకలు, లక్ష పందులు, 23 లక్షల కోళ్ళుఉన్నాయి. అయితే మొన్నటితుపాను వీటిలో ఎన్ని మృత్యువాతపడింది ఇప్పటికిప్పుడే అంచనావేయడం సాధ్యంకాదు

ప్రభుత్వంవద్ద లభించిన సమాచారాన్ని బట్టి 1972లో ఈరెండు జిల్లాలలో 11,600 ఆయిల్- విద్యుత్ పంపుసెట్లు వున్నాయి. వీటి సంఖ్య గతఆయిదేళ్ళలో గణనీయంగా పెరిగివుంటుంది. మొన్నటి తుపానులో అందరు దివి. రేవల్లె తాలూకాలలో పంపు సెట్లు తీవ్రంగా దెబ్బతిని ఉంటాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఇరిగేషన్ పనుల మరమ్మతుకు చర్యలు

రాష్ట్రంలో వరదలకు, తుపానుకు గురైన ప్రాంతాలలో చెరువులు, కాల్వలవంటి ఇరిగేషన్ పనులను ఎదిన గండ్లను పూడ్చడానికి తాత్కాలిక సహాయ కార్యక్రమాలను తక్షణమే చేపట్టవలసిందని రాష్ట్ర ప్రభుత్వం, సూపరింటెండింగ్ ఇంజనీర్లను కోరింది

విశాఖజిల్లాలో తుపానుకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తున్న పత్రికా విలేకరుల బృందానికి ఇక్కడికి 50 కిలోమీటర్ల దూరంలోవున్న యలమంచిలిలో రాష్ట్ర మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు మొన్న ఈ విషయాన్ని తెలియజేశారు.

ప్రభుత్వ ఉత్తర్వులకోసం ఎదురుచూడక, ఇరిగేషన్ కాల్వలకు, చెరువులకు పడిన గండ్లకు కిట్టబడేసే కార్యక్రమాన్ని చేపట్టవలసిందని ఇంజనీర్లను ఆదేశించట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వం సహాయ చర్యలను చేపట్టడానికి వీలుగా ఇరిగేషన్ పనుల విషయంలో ఒక వారంలోగా ఇంజనీర్లు సమగ్రమైన అంచనాను పంపవలసి వుంది.

ఇరిగేషన్ పనులకు మరమ్మతు పనులను ప్రారంభించడానికిగాను విసారనులతో పాటు తమ నివేదికలు పంపవలసిందని తుపానుకు గురైన కోస్తాజిల్లాల కలెక్టర్లను కోరినట్టు మంత్రి వెల్లడించారు

విశాఖ జిల్లాలో వరదలవల్ల సంభవించిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రిచే నియమితులైన మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు, మంత్రి శ్రీ అప్పుడు దొరతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. కాననపత్యులు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు, శ్రీ పి. వి. రమణ చర్చలలో పాల్గొన్నారు.

తుపానుకు గురైన ప్రాంతాలలోని ప్రజలకు సహాయం కల్పించే విషయంలో ఎంత మొత్తాన్ని అయినా ఖర్చుచేయడానికి ప్రభుత్వం వెనుకాడదని మంత్రి హామీ ఇచ్చారు.

అనకాపల్లి, యలమంచిలి తాలూకాలలోని గ్రామాలను చూడడానికి తన వెంట వచ్చిన పత్రికా విలేకరులతోమంత్రి శ్రీ అప్పుడుదొర మాట్లాడుతూ; రాష్ట్ర ప్రభుత్వత రెవిన్యూఐకాయిలను వాయిదా వేయాలని కోరారు.

జిల్లాలో 18 వేల ఎకరాలలోని వరి, 14 వేల ఎకరాలలోని చెరకు వంట దెబ్బతిన్నట్టు అధికారులు మంత్రికి తెలియచేశారు యలమంచిలి తాలూకాలోని 100 గ్రామాలు వరదలవల్ల దెబ్బతిన్నాయి. 10 వేల పైగా ఇళ్ళు కూలి పోయాయని వారు చెప్పారు.

పంటల భీమా పథకం: రాజ్యసభలో శ్రీ రంగా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 25— ఆంధ్ర కోస్తాలో తుపాను బీభత్సంపై రాజ్యసభ చర్చలో పాల్గొంటూ నిన్న కాంగ్రెస్ సభ్యుడు ఆచార్య ఎన్. జి. రంగా తుపానులు, వరదలకు గురయ్యే ప్రాంతాలలో పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని గట్టిగా వాదించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో ఇటీవల వచ్చిన తుపానులవల్ల కలిగిన అపారమైన నష్టాల గురించి రాజ్యసభలో నిన్న చర్చను ప్రారంభిస్తూ శ్రీ రంగా ఆ విషయంచెప్పారు. ధాన్యాగారమైన ఆప్రాంతాలలో 20 లక్షల ఎకరాలలో వరి పంట ధ్వంసమైపోయిందని. అందువల్ల అయిదు కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని ఆయన తెలియజేశారు.

తుపానువల్ల కనీసం 10 వేల మంది వరకు చనిపోయిన ప్రాంతాలను సందర్శించవలసిందని ప్రధాన మంత్రిని ఆయన కోరారు

తుపానులు, వరదలు వంటి జాతీయ విపత్తులను ఎదుర్కొనడానికి దీర్ఘకాలిక చర్యలు అవసరమని శ్రీ రంగా సూచించారు.

శ్రీ ఆర్. నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒకటిన్నర శతాబ్దం క్రితం వచ్చిన తుపానులో 30 వేలమంది చనిపోయినప్పుడు, సైన్స్, సాంకేతిక విజ్ఞానం పెరిగిందని చెప్పుకొనే ఈవాడు దాదాపు అంతమంది చనిపోవడం ఎందుకు జరిగిందని ప్రశ్నించారు ముందుగా వాతావరణశాస్త్రజ్ఞులు హెచ్చరికలు చేసినప్పటికి, ఎందుకు ముందుజాగ్రత్తలు తీసుకోలేదని కూడా ఆయన ప్రశ్నించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఖరిని ఆయన విమర్శించారు. తుపాను వేలాది మంది ప్రాణాలను బలిగొంటూ వుంటే ముఖ్యమంత్రి ఢిల్లీలో రాజకీయ మంతనాలు ఆడుతున్నారని, నవంబరు 20వ తేదీన మాత్రమే ఆయన రాష్ట్రానికి వెళ్ళారని ఆయన విమర్శించారు. 40 లక్షల టన్నుల ధాన్యం నష్టమైందని, రాష్ట్ర ప్రభుత్వం తనవిధి నిర్వహణలో విఫలమైందని శ్రీ నరసింహారెడ్డి చర్చలో శ్రీయుతులు ఎస్. కుమారన్ (కమ్యూ), ఎస్. ఎల్. యాదర్ (కాం) పి. రామమూర్తి (మార్క్సిస్టు) ఇ ఆర్. కృష్ణన్ (ఎ ఐ ఎ. డి. ఎం. కె) పాల్గొన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జనార్దనరెడ్డి మాట్లాడుతూ తుపానువల్ల ఏర్పడిన పరిస్థితి తీవ్రతను కేంద్రం గుర్తించలేదని, పత్రికలు కూడా పూర్తి సమాచారాన్ని తెలియజేయలేదని విమర్శించారు.

శ్రీ ఎం. ఆర్. కృష్ణ కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని విమర్శించారు

శ్రీ వి.వి. రాజు మాట్లాడుతూ, జాతీయ విపత్తులను ఎదుర్కొనడానికి శాశ్వత సహాయ నిధిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల వచ్చిన తుపానులవంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు తోడ్పడడానికి ఏ సంస్థలైనా స్వాధీనం చేసుకొనే అధికారం ఆ సంస్థకు వుండాలని ఆయన సూచించారు.

శ్రీ చవాన్ సూచన

లోకసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రిత్వశాఖ నిబంధనల ప్రకారంగాక, పరిస్థితి తీవ్రతను బట్టి పని చేయాలని ప్రభుత్వానికి సూచించారు. తక్షణం జరిగిన నష్టాన్ని అంచనా వేయడం కష్టమని, అందువల్ల తక్షణ సహాయ కార్యక్రమంపై కేంద్రీకరించాలని ఆయన కోరారు.

సమర్థమైన తుపాను హెచ్చరిక వ్యవస్థని రూపొందించడానికి శాస్త్రవేత్తలు పరిపాలకులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె విజయ భాస్కరరెడ్డి మాట్లాడుతూ, సహాయానికి, పునరావాస కల్పనకు స్వల్పకాల, దీర్ఘకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

మత్స్యకారులకు పక్కా ఇళ్ళు కట్టించాలని, రైతులకు ఋణాలను మాఫీ చేయాలని, రెండవ పంటకు కొత్తగా ఋణాలు, విత్తనాలు, ఎరువులు కల్పించడం ద్వారా సహాయం చేయాలని ఆయన కోరారు.

తుపానుకు గురైన ప్రాంతాలలో తక్షణం సైనిక సహాయం ఆవశ్యకత: గుంటూరు జిల్లా ఎం.పి.ల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 25— శ్రీయుతులు వెనిగళ్ళ పత్యనారాయణ, పాముల పాటి అంకినీడుప్రసాదరావు, మేడూరి నాగేశ్వరరావులతోకూడిన పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ నేర్లోలు హనుమయ్య నాయకత్వాన గుంటూరు పట్టణంతో సహా జిల్లాలో ఇటీవల వచ్చిన పెనుతుపానుకు గురైన రేవల్లె తాలూకాను, తెనాలి తాలూకాలలో మొన్న పర్యటించారు.

వందలతో సహా జరిగిన ఆస్తి నష్టం రెండు వందల కోట్లకుపైగా వుంటుందని వారు తెలియజేశారు.

ఎత్త గ్రామం వెలువల పశువుల మృత కళేబరాలు కరిచివాని వాసన కొడుతూ కన్పించాయని వారు చెప్పారు.

గుంటూరు పట్టణం తుపాను వల్ల ఎక్కువగా నష్టపోయింది. వీధి చోటా మానవ కళేబరాలు, పడిపోయిన పూరిళ్ళు, చెట్లు, టెలిఫోన్, విద్యుచ్ఛక్తి స్తంభాలు కనిపిస్తున్నాయని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ స్తంభాలు పడిపోవడమో, దెబ్బతినడమో జరిగిందని, వాటి పునరుద్ధరణకు తక్షణం సైన్యాన్ని పిలిపించాలని వారు తెలియజేశారు

గుంటూరు తాలూకాలోనే సుమారు 400 మంది చనిపోవడమే కాకుండా 40 వేల పూరిళ్ళు కూలిపోయాయని, పొన్నూరు చుట్టుపట గ్రామాలలో సుమారు 30 వేల పాకలు, బాపట్ల తాలూకాలో 40 వేల పూరిళ్ళు రేవల్లె, తెనాలి తాలూకాలలో సుమారు లక్ష ఇళ్ళు ధ్వంసమైనాయి బాపట్ల తాలూకాలోని అప్పాపురం ప్రాంతం జలమయమైంది. మొత్తం వరి పొలాలు మునిగిపోయి సముద్రం వలె కనిపిస్తున్నాయి

చర్చిలో తలదాచుకొంటూ తుపానుకు అని కూలడం వల్ల సుమారు 80,80 మంది సజీవసమాధి అయిన పొన్నూరు సమీపంలోని కోమలి, ఇటికపాడు గ్రామాలను కూడా వారు సందర్శించారు.

రేవల్లె తాలూకా కూడా తుపాను తాకిడికి బాగా దెబ్బతిన్నదని. రేవలె చుట్టు పట్ల గ్రామాలలో పరిస్థితి హృదయవిదారకంగా వుందని వారు తెలియజేశారు. సమీపంలోని లంకలలో వేలాది మందితుపానుకు కొట్టుకు పోయివుంటారని భయపడుతున్నట్టు వారు తెలియజేశారు.

తెనాలి తాలూకాలో ఏంట భూములు మునిగిపోవడం వల్ల ఎక్కువ నష్టం జరిగిందన్నారు.

అరటి, చెరకు, విమ్మతోటలు, వరి, వత్తి, పొగాకు పైర్లు, ఇతర వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, నిట మునిగివున్నాయని వారు చెప్పారు.

తుపానుకు గురైన వివిధ ప్రాంతాలలో హెలికాప్టర్ల ద్వారా ఆహారం పొట్లాలు పడ్డయి చేస్తున్నప్పటికీ, గ్రామాలలో సహాయ కార్యక్రమాలు ప్రారంభం కాలేదని, జిల్లా, తాలూకా కేంద్రాలలో మాత్రమే సహాయ కార్యక్రమాలు ప్రారంభమైనాయని, తక్షణం గ్రామీణ ప్రాంతాలలో సహాయకార్యక్రమాలు ప్రారంభించాలని వారు అధికారులను కోరారు

అవసరమైన సహాయం చేయడానికి నష్టం గురించి ప్రధానమంత్రికి వివేదిక అందజేస్తామని వారు తెలియజేశారు.

శిస్తు రెమిషన్ ఇవ్వడమే కాకుండా, రైతులకు తక్షణం ఋణాలు ఇవ్వాలని కూడా వారు సూచించారు.

ముందు జాగ్రత్తల విషయంలో లోపం

మొన్నటి తుపాను జలప్రళయం యావద్భారతానికి ధాన్యాగారమైన ఆంధ్రప్రదేశ్‌ను ధ్వంసం చేసింది. పంటలకు ప్రాణాలకు అపార నష్టానికి కారణమైంది, ఇది ఆంధ్రుల అభ్యుదయానికి తీవ్రమైన ప్రతిబంధకం.

మీరు "జాతీయ విపత్తు-1" సంపాదకీయంలో పేను తుపాను రానున్నదని మనకు ముందుగా తెలుసు. నవంబర్ 18, 19 తేదీలలో ఆకాశవాణి తుపాను హెచ్చరికలను పదే పదే చేసింది కూడా. అయినప్పుడు తుపాను తాకిడికి గురికాగల అనేక దివిసీమలోని సముద్ర తీర గ్రామవాసులను సురక్షిత ప్రాంతాలకు చేరవేయకపోవడం పొరపాటుకాదా? సముద్రతీరానికి వస్తిహితంగా వున్న గ్రామాలవారిని ఖాళీ చేయిస్తే మృతుల సంఖ్య కొంతవరకైనా తగ్గివుండేదికాదా? అన్న మాటలు రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన పైఖరిని స్పష్టంచేస్తున్నాయి.

టి. సీతారామయ్య, అమ్మం

జన వాక్యం

"రైతాంగాన్ని ఆదుకోవాలి"

కోస్తా ఆంధ్రదేశాన్ని తుపాను మరుభూమిగా మార్చివేసింది. ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి, ప్రకాశం జిల్లాలలో తుపాను విలయతాండవం చేసి ప్రజా జీవితాన్ని అయోమయంలో పడవేసింది.

ఒక్కసారిగా మెరుపుదాడి జరిగినట్లుగా తుపాను ఈ ప్రాంతాలపై విరుచుకుపడి అల్లకల్లోలం చేసింది ధనికేద తారతమ్యం లేకుండా నాశనంచేసి, వదిలి పెట్టింది. 1976లో వచ్చిన తుపానులు పంటను కొంతమేరకు నాశనం చేసినప్పటికి రైతాంగం ఎలాగో తట్టుకొని 1977లో పంటలు పండించగలిగారు. ఈసారి వంటలించిన తుపాను ఇక రైతుకు బ్రతుకుపై ఆశకుకూడా లేకుండా చేసేశట్టవుంది.

ప్రభుత్వం తరపెట్టినన సహాయక చర్యలు తాత్కాలికంగా కొంత ఉపశమనాన్ని ఇవ్వవచ్చు. కాని మోడైపోయిన ఇక్కడి ప్రజా జీవితాన్ని తిరిగి చివురింపజేయలేము. యుద్ధానంతరం చర్యలలాంటి చర్యలను అమలుజరిపి ఇక్కడ ప్రజాజీవితాన్ని నిలబెట్టవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వున్నది.

ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని ఈసారు పునర్నిర్మాణం గావించకపోతే ఈ ప్రాంతంలో నివసిస్తున్న రైతాంగం కాని, వ్యవసాయకూలీలుగాని పృథివిలేనివారై దిక్కుతోచక బ్రతుకుపై ఆశలుడిగి ఆకలి దాహాలకు, ఆత్మహత్యలకుకూడా నెలవుకాగలదు జరిగిన నష్టం కంటె భవిష్యత్తులో జరగబోయేది ఇంకా ఎక్కువవుతుందేమోననే భయం జనాన్ని పట్టి పీడిస్తున్నది.

రైతాంగానికి ఎకరాకు రు 1000 వరకు దీర్ఘ కాలిక ఋణంగాని లేదా రు. 500లు చొప్పున సబ్సిడీ, మరొక రు. 500లు చొప్పునవడ్డీలేని ఋణంగాని తక్షణమే సమకూర్చాలి. నాశనమైన ఈ పంట పొలాలలో తిరిగి పంటలు వేసికొని పండించుకొనేందుకు వారికి అవకాశాన్ని, శక్తిని కల్పించాలి. ఇది జాతి కర్తవ్యం.

ఒకేఒక మాటలో చెప్పాలంటే ఇక్కడ మిగిలిందేమీ లేదు. మిగుల్చుకున్నవారెవరూ కనబడరు మానవతా దృష్టితో, కారుణ్యంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది ప్రజల జీవనాన్ని పునర్నిర్మాణం చేసి యథాస్థితికి తేవడం ప్రస్తుత కర్తవ్యం. అందుకుగాను ప్రభుత్వం వెంటనే పూనుకొని యుద్ధ సమయంలో జరిపే కార్యక్రమాలలాంటి చర్యలను చేపట్టి తక్షణమే ఇక్కడ ఆదుకోకపోతే ఒక దశాబ్దం దాకా తిరిగి వికసించలేదు.

వడ్డెంపూడి హనుమంతరావు, గుంటూరు.

రెమిషన్ మంజూరు

కోస్తా జిల్లాలలో తుపానువల్ల విపరీత నష్టం కలిగింది. కొన్ని వందల చేలలో లద్దివురుగు రెల్లెరాల్చివేసింది. కోసినచేలు నీటిలో మునిగిపోయాయి. చేతికి వచ్చిన ధాన్యానికయితే కిట్టుబాటు ధరలు లేవు

రబీ పంటకై పోసిన ఆకుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. సబ్సిడీ ధరలకు విత్తనాలు, ఎరువులు పకాలంలో అందజేయాలి రెమిషన్ ప్రకటిస్తూ వస్తున్నారు. తక్కావీ ఋణాల వసూళ్ళు వాయిదా వేయాలి. రైతులను ఆదుకొనడం ప్రభుత్వ కర్తవ్యం

మేడపాటి సుబ్బిరెడ్డి

అర్తమూరు, తూర్పుగోదావరిజిల్లా

1977 నవంబర్ 26 శనివారం	1977 నవంబర్ 27 ఆదివారం
శ్రీ పింగళ నామ సంవత్సర కార్తీక బ॥ పాడ్యమి: రా॥ 10-52 రోహిణి: రా॥ 12-39 వర్జ్యం: సా॥ 3-59 నుంచి 5-35 వరకు	శ్రీ పింగళ నామ సంవత్సర కార్తీక బ॥ విదియ: రా॥ 1-52 మృగశిర: రా॥ 3-16 వర్జ్యం: ఉ॥ 6-52 నుంచి 8-38 వరకు

చిత్రసీమ

"పంతులమ్మ"లో ఇద్దరు అందాల హీరోయిన్‌లు

నవతా ఆర్ట్స్‌వారి "పంతులమ్మ" చిత్రం కొద్దిపాటి ప్యాచ్‌వర్క్ మినహాగా పూర్తయింది. డిసెంబర్‌లో రీ రికార్డింగ్ పూర్తిచేసుకొని జనవరిలో విడుదల కాగలదు.

డైరెక్టర్ పార్థసారథి అందించిన కథతో ఈ చిత్రంలో ఆరు పాటలు, ఒక పద్యం వున్నాయి. మొత్తం పాటలన్నింటిని ఊటీలోనే చిత్రీకరించినట్టు నిర్మాత తెలియజేశారు

"పంతులమ్మ"లో రంగనాథ్, దీప, బేబిరాణి

రంగనాథ్, లక్ష్మి ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ వర్ణచిత్రంలో దీప, గిరిజ, రాజ్ కొండలరావు, శరత్ బాబు, ప్రదీప్ మున్నగువారు ఇతర పాత్రలను పోషించారు.

సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మాటలు: డి. విశ్వప్రకాశ్, సంగీతం: రాజన్ – నాగేంద్ర, పాటలు: ఆరుద్ర, నేపథ్యగానం: బాలసుబ్రహ్మణ్యం, నిర్మాత: శ్రీ ఎన్. కృష్ణంరాజు, విడుదల: అన్నపూర్ణ.

—పర్మ

వార్తల నేపథ్యంలో విశేషాలు

పెరుగుతున్న రైలు ప్రమాదాలు

ఇటీవల దేశంలో రైలు ప్రమాదాలు ఎక్కువైనట్టు కనిపిస్తున్నది. అహమ్మదాబాద్–న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌కు హర్యానాలోని రేవారీ జంక్షన్ సమీపంలో జరిగిన ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైనారు. పెక్కుమంది గాయపడినారు. ఈ ప్రమాదంలో ప్రముఖ పార్లమెంటేరియన్, రాజ్యసభ సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి మృతి చెందడం విచారకరం. విచిత్రమైన విషయం-రైలు ప్రమాదాలను గురించి రాజ్యసభ చర్చిస్తున్న సమయంలోనే ఈ ప్రమాద వార్త చేరడం. ప్రమాదంలో రాజ్యసభ సభ్యుడు మరణించడం!

ఈ నవంబర్ నెలలోనే ఇది మూడవ ప్రమాదం. ఈ విషయాన్ని రైల్వే మంత్రే స్వయంగా వెల్లడించారు.

అంతకు పూర్వం కూడా భీకరమైన రెండు రైలు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర రైల్వేలోని పరాయ్ గోపాల్ ఫ్లాగ్ స్టేషన్ వద్ద తాగుబోతు

తుపానుబాధితులకుసహాయ చర్యలలో అవసరమైతే కేంద్రం జోక్యం: రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 25— తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయక చర్యలు అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేసే తీరును, వచ్చే మూడు రోజులలో సమీక్షించి, ఆ తర్వాత అవసరమైతే కేంద్రం జోక్యం చేసుకుంటుందని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

కృష్ణాజిల్లాలోని ఉప్పెన తుపాను దెబ్బతిన్న ప్రాంతాలను మొన్న, నిన్న పరిశీలించిన తర్వాత ఆయన నిన్న సాయంత్రం విమానంలో హైదరాబాదు వెళ్ళారు.

శ్రీ సంజీవరెడ్డి గన్నవరం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, రెండు మూడు రోజుల తర్వాత కూడా సహాయక చర్యల గురించి నిర్ణయాలువస్తే అప్పుడు మేము మళ్ళీ వస్తామన్నారు. అవసరమైతే ప్రధాన మంత్రి కూడా ఇక్కడకు వస్తారు. నేనే ఆయనను ఇక్కడకు వచ్చి ఈ ప్రాంతాన్ని చూడవలసిందని చెబుతాను అని రాష్ట్రపతి చెప్పారు.

సహాయక చర్యల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తూనే వున్నదని, అయితే ఇంకా ఎంతో చేయవలసి వున్నదని, యుద్ధ ప్రాతిపదికపై పనులు జరగవలసి వున్నవని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఇప్పటివరకు జరిగిన సహాయ కార్యక్రమాలపై రాష్ట్రపతి వ్యాఖ్యానిస్తూ, ప్రతి గ్రామానికి ఈ రోజు సాయంత్రమే డాక్టర్లను పంపడం జరిగిందని తమకు చెప్పారని, ఎంతో మంది సీనియర్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించిందని, వారంతా ఉత్సాహంతో పనిచేయవలసిందని, వారు చేస్తారని తమకు నమ్మకంవున్నదని రాష్ట్రపతి అన్నారు

మృతదేహాల తొలగింపు గురించి వాయిస్ ఆఫ్ అమెరికా విలేకరి అడిగిన ప్రశ్నకు రాష్ట్రపతి సమాధానమిస్తూ, కొన్ని ప్రాంతాలలో శవాలను పాతిపెడుతున్నారని, మరికొన్నిచోట్ల దహనంచేస్తున్నారని అయితే కొన్ని సమస్యలు వున్నాయని, విజయానికి దివిసీమ సహాయక చర్యల అమలులో పెక్కు చిక్కు సమస్యలు వున్నాయని అన్నారు.

ఇక్కడ ఇమిడివున్నది డబ్బు సమస్య కాదు. ప్రజలను చేరుకోవడం ఎలాగ అన్నదే ప్రశ్న కొన్ని గ్రామాలకు ఇంకా చేరనేలేదని నాకు తెలిసింది అధికారులు కదిలి పనిచేయాల్సి వుంది వారిచేత పని చేయించవలసివుంది ముఖ్యమంత్రి అవసరమైన చర్యలు గైకొనగలరని ఆశిస్తున్నాను అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తుపాను బాధితులకు సహాయం చేయడానికి ఏ రూపంలో ఏ విధంగా కావాలన్నా సహాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా వున్నదని, ప్రధాన మంత్రితో కూడా తాము మాట్లాడామని రాష్ట్రపతి తెలియజేశారు. ఏ విధమైన సహాయం కావాలో అడగవలసినది రాష్ట్ర ప్రభుత్వమేనని ఆయన ఉద్ఘాటించారు

ఢిల్లీనుంచి నాయకులు ఎక్కువగా రావడంవల్ల సహాయక చర్యలకు అవరోధం కలుగుతుందని ఇక్కడ అధికారులు అభిప్రాయాలు వ్యక్తం చేశారని, ఈ విషయంలో తాము ఢిల్లీ వెళ్ళినప్పుడు తగు చర్యలను గైకొనగలమని ఆయనచెప్పారు

గుంటూరు పర్యటనను వెళ్ళనందుకు విచారం

హెలికాప్టర్లు సమయానికి రానందున తాము గుంటూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలకు వెళ్ళలేకపోయామని, ఇందుకు తాము విచారిస్తున్నామని రాష్ట్రపతి చెప్పారు. తాము ఆ ప్రాంతాలను కూడా చూద్దామనుకున్నామని కాని రేపు మద్రాసు వెళ్ళడాన్ని రద్దుచేసుకోవడానికి అవకాశం లేనందున వెళ్ళిపోవలసివచ్చిందని పత్రికాముఖంగా గుంటూరు ప్రజలకు విచారంవెలిబుచ్చారు.

దివి ప్రాంతంలో ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని, అక్కడ వ్యాధుల నివారణ అత్యవసరంగా చేపట్టవలసిన కార్యక్రమమని రాష్ట్రపతి చెప్పారు, ఇతరచోట్ల విద్యుచ్ఛక్తి తదితర వస్తువుల పునరుద్ధరణ ఇంకా జరగవలసివుందని ఆయన అన్నారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కారదాముత్తర్జి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కూడా రాష్ట్రపతితోపాటు హైదరాబాద్ వెళ్ళారు జనతాపార్టీ నాయకులు శ్రీ గొతు లచ్చన్న, శ్రీ మంకర సత్యనారాయణ, శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, శ్రీ మంకర కనకారావు తదితరులు వీడ్కోలు చెప్పారు

ఏమైనా నిర్యాతులు వుంటే, తమకు వ్రాయవలసిందని, అవసరమైతే ఢిల్లీరావలసిందని, తాము తగు చర్యలు గైకొనగలమని రాష్ట్రపతి హామీ ఇచ్చినట్టు శ్రీ మంకర సత్యనారాయణ చెప్పారు.

శ్రీ డి. వి.ఎస్ రాజు విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 25— చిత్రపరిశ్రమకు చెందిన స్టూడియో అధిపతులు, నిర్మాతలు, పంపిణీదారులు, కళాకారులు, పాంకేతికనిపుణులు, ఎగ్జిబిటర్లు తుపానుబాధితులకు ఉదారంగా విరాళాలు, దుస్తులు, ఆహారపదార్థాలు, మందులు మొదలగునవి విరాళంగా ఇచ్చి, సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వానికి స్వచ్ఛందవంతులు సహకరించవలసిందిగా దక్షిణభారత చలనచిత్ర మండలి; తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు శ్రీ డి.వి.ఎస్. రాజు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

బంగాళాఖాతంలో మరో వాయుగుండం

హైదరాబాద్, నవంబర్ 25— బంగాళాఖాతంలో నిన్న ఉదయం మద్రాసుకు 740 కిలోమీటర్ల దూరంలో ఆగ్నేయ దిక్కుగా మరొక వాయుగుండం ఏర్పడింది. అది మరింత తీవ్రతరమై పశ్చిమ దిశగా తమిళనాడు కోస్తావైపు వయనించే సూచనలు వున్నాయి.

మెదక్, నిజామాబాద్, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్లు జిల్లాలలో ఒక మాదిరి వర్షాలు పడే సూచనలు వుండగా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో చెదురు మదురు వర్షాలుపడే సూచనలుకూడా వున్నాయి.

లోక్‌సభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ నవంబర్ 25— దేశంలోని తుపాను బాధితులకు భారీయెత్తున సహాయం చేయవలసిందిగా నిన్న లోక్‌సభలోని అన్ని వర్గాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కోస్తా ప్రాంతాలలో తరచు సంభవించే ప్రకృతి వైపరీత్యాలవల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా దీర్ఘకాలిక చర్యలు గైకొనాలని కూడా అన్ని పార్టీల సభ్యులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సి కె చంద్రప్పన్ ప్రవేశపెట్టిన ఒక తీర్మానంపై సభ చర్చించింది. విదేశీ సహాయం లేకుండానే ప్రస్తుత పరిస్థితిని తట్టుకునే స్థితిలో ప్రభుత్వమున్నదని, తుపాను దెబ్బతిన్న రాష్ట్రాలకు సహాయం చేయడంలో నియమ నిబంధనలంటూ ప్రభుత్వం వెనుకాడబోదని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ భానుప్రతాప్ సింగ్ హామీ ఇచ్చిన అనంతరం శ్రీచంద్రప్పన్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

వాస్తవానికి సహాయం అభ్యర్థించిన రాష్ట్రాలకు సత్వర సహాయం అందిందడంలో ప్రభుత్వం జాప్యం చేయలేదని శ్రీ ప్రతాప్‌సింగ్ స్పష్టంచేశారు ఉదాహరణకు తమిళనాడు ప్రభుత్వం కోరిన వెంటనే అర్థగంటలోగా అయిదు వేల ఉన్నుల బియ్యం సరఫరాకు ఆదేశాలిచ్చినట్టు ఆయన తెలిపారు.

అదేవిధంగా బొగ్గులు, పిల్లల ఆహారం వైద్యుల కొరత లేదని, ఎట్టి జాప్యంలేకుండా వాటిని తరలించడం జరిగిందని శ్రీ భానుప్రతాప్‌సింగ్ వెల్లడించారు

దేశంలో వాతావరణ శాఖ చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. 48 గంటల ముందుగానే తుపాను హెచ్చరికలు చేయడంలో ఆ శాఖ విశేష కృషి చేసిందని ఆయన అన్నారు.

శ్రీ డి. వి.ఎస్ రాజు విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 25— చిత్రపరిశ్రమకు చెందిన స్టూడియో అధిపతులు, నిర్మాతలు, పంపిణీదారులు, కళాకారులు, సాంకేతికనిపుణులు, ఎగ్జిబిటర్లు తుపానుబాధితులకు ఉదారంగా విరాళాలు, దుస్తులు, ఆహారపదార్థాలు, మందులు మొదలగునవి విరాళంగా ఇచ్చి, సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వానికి స్వచ్ఛందవంతులు సహకరించవలసిందిగా దక్షిణభారత చలనచిత్ర మండలి; తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు శ్రీ డి.వి.ఎస్. రాజు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ముందుగానే తుపాను హెచ్చరికలు అందినా

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం: రాజ్యసభలో మంత్రి విమర్శ

న్యూఢిల్లీ నవంబరు 25— దక్షిణాదిన అనేక ప్రాంతాలలో ఇటీవల సంభవించిన తుపానువల్ల భారీ నష్టం జరిగిందని, తుపాను బాధితులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయం చేస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ నిన్న పార్లమెంటుకు హామీ ఇచ్చారు

బాధితులకు సహాయపడడంలో తోడ్పడవలసిందిగా అన్ని రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ భాను ప్రతాప్ సింగ్ రాజ్యసభలో ప్రసంగిస్తూ, వాతావరణ శాఖ సకాలంలో హెచ్చరికలు చేసినప్పటికీ, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంకుదుకు, రక్షణ దళాల సేవలను వినియోగించుకోవడంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు

బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన సహాయాన్నంతటినీ కేంద్రం అందించిందని శ్రీ భాను ప్రతాప్ సింగ్ చెప్పారు. దక్షిణ రాష్ట్రాలలో తుపాను తీవ్రతపైలోక్ సభలో సి.పి.ఐ పక్షనేత శ్రీ సి కె చంద్రప్పన్ చర్చను ప్రారంభించగా, రాజ్యసభలో కాంగ్రెస్ పక్షనేత శ్రీ ఎన్. జి రంగా చర్చను ప్రారంభించారు.

తుపాను తీవ్రత గురించి వాతావరణ శాఖ గత 17, 18 తేదీలలో హెచ్చరికలు చేసింది, హెచ్చరికలను ఆకాశవాణికూడా ప్రసారం చేసింది శ్రీ సింగ్ రాజ్యసభలో వివరించారు.

అయితే వాటిని గురించి అంతగా ఆందోళన చెందనవసరంలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్రధాన కార్యదర్శి కేంద్రానికి తెలియజేశారని శ్రీ సింగ్ తెలిపారు. రక్షణదళాల సేవలను ఆ రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేదని ఆయన అంటూ, ఆ సమయంలో సైన్యం సహాయం అనవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయపడిందని విమర్శించారు.

ఆ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం కనుక సక్రమంగా చర్యలు గైకొనివుంటే ఎలుపుపు అమాయకుల ప్రాణాలు రక్షింపబడి వుండేవని శ్రీ భానుప్రతాప్‌సింగ్ అన్నారు.

ప్రధాని పర్యటనకై సలహా ఇవ్వగలనని రాష్ట్రపతి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25— ప్రతి గ్రామానికి "కమ్యూనిటీ హాల్" వుంటే ప్రకృతి ప్రమాదాలు సంభవించినప్పుడు పేదవారు తలదాచుకోవడానికి, ప్రాణాలు దక్కించుకోవడానికిరక్షణ కల్పించుకోవడానికి రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి విన్న ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

తుపాను బాధిత ప్రాంతాలలో చురుకుగా సహాయ కార్యక్రమాలు సాగుతున్నాయని, ఇవే 22 వ తేదీన జరిగితే ఇంకా తృప్తి చెందేవారినని రాష్ట్రపతి అన్నారు, అయితే అవరోధాలు అనేకం వున్నాయని కూడా ఆయన అన్నారు.

తాను ఢిల్లీ వెళ్ళగానే, ఈ ప్రాంతాలను సందర్శించవలసిందిగా ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌కి సలహా ఇస్తానని చెప్పారు.

తాను మద్రాసునుంచి 26వ తేదీన ఢిల్లీ తిరిగి వెళ్ళే సమయంలో రాష్ట్రంలో సహాయ కార్యక్రమాలలో జరిగిన పురోగతిని గురించి ముఖ్యమంత్రి తెలియ జేయగలరని చెప్పారు.

గుంటూరు జిల్లాలో అస్తి నష్టం ఎక్కువగా జరిగిందని, దివిసీమలో ప్రాణ నష్టం ఎక్కువగా జరిగిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ప్రాణ నష్టం తుది లెక్కలు ముఖ్యమంత్రి చెప్పిన సంఖ్యకు మించి వుండబోవని తాను ఆశిస్తున్నానని అన్నారు. మృతుల సంఖ్య ఇరవై వేలవరకు వుండవచ్చనే వార్తలవల్ల రాష్ట్రపతి తమ ఆశ్చర్యం వెలిబుచ్చారు.

విదేశాల సహాయం ఎమి తీసుకోగలమని ఆయన అంటూ "సహాయం చేస్తామన్నందుకు ధన్యవాదాలు" అన్నారు.

జర్మనీ ఫ్రాన్స్ దేశాలు ఫ్యాక్టరీకి చెడ్ ఇళ్ళు నిర్మించడానికి సహాయపడతామన్నారని, ఇది ఎంతవరకు స్వీకరించి అమలుచేయగలమో చూడవలసివున్నదని రాష్ట్రపతి అన్నారు

హెలికాప్టర్ సౌకర్యం లేనందువలన్ని ప్రాంతాలను చూడలేకపోయినందుకు రాష్ట్రపతి తమ విచారం వ్యక్తం చేశారు.

శ్రీ సుందరయ్య సూచించినట్టు వారం రోజులపాటు రేషన్ ఇవ్వడంలో సమస్య లేదని ముఖ్యమంత్రి చెప్పారని కూడా రాష్ట్రపతి వెల్లడించారు. అలాగే వస్త్రాలు కూడా పంపిణీ చేయవచ్చని అన్నారు.

కలరా వ్యాధి వ్యాపించకుండా తక్షణం జాగ్రత్తలు గైకొనాలని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. అరటి తోటలు పూర్తిగా ధ్వంసమైనాయని, చెరకు, వరి కొంత మేరకు దెబ్బతిన్నాయని రాష్ట్రపతి అన్నారు.

పేద ప్రజలే ఈ తుపానువల్ల పెద్ద నష్టాలకు గురైనారని, శ్రీ సంజీవరెడ్డి తమ ఆవేదన వెలిబుచ్చారు.

దివిసీమలోని ఏడుగ్రామంలో పక్కా భవనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 25— శాశ్వత రక్షణ కార్యక్రమంగా దివి తాలూకా సముద్రతీర ప్రాంతాలలోని ప్రతి గ్రామంలో ఒక భవనం నిర్మించాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సూచించారు.

అవనిగడ్డలో నిన్న ఉదయం ముఖ్యమంత్రి ప్రభృతులతో చర్చలు జరిపినపుడు ఆయన ఈ మాట చేశారు. మామూలు సమయాలలో ఈ భవనాలు పాఠశాలలుగా, సామాజిక సేవాకేంద్రాలుగా ఉపయోగించుకోవచ్చునని, ఉప్పెన తుపాను వంటి విపత్కర సమయాలలో ప్రజలకు రక్షణకు ఇవి ఉపకరిస్తాయని రాష్ట్రపతి అన్నారు.

1979 మార్చినాటికైనా వీటిని పూర్తిచేయాలని ఆయన సలహా ఇవ్వగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెంటనే వాటి నిర్మాణం చేపడతామని, 1978 నవంబరునాటికే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

మొన్నటి ఉప్పెనలో దేవాలయాలు ముఖ్యంగా రామాలయాలు ఏ విధంగా ప్రజలను కాపాడిందీ రోడు, భవనాల శాఖ మంత్రి శ్రీ వసమోలు వెంకట్రావు రాష్ట్రపతికి వివరించారు. ఏదైనా మంచిదేనని, పోతే ఆలయాలు కట్టించినా అవి ఉపయోగపడతాయని, ఒక్కొక్కటి లక్షరూపాయలకు మించదని రాష్ట్రపతి అన్నారు.

అవనిగడ్డ సేవాసదన్‌లో అన్నం కోసం కూర్చున్న ఒక పాపను పలకరిస్తున్న రాష్ట్రపతి.

యుద్ధ ప్రాతిపదికపై సహాయచర్యలకు రాష్ట్రపతికి జనతా నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 25— తుపాను తీవ్రతకు గురైన ప్రాంతాలలో పేరుకుపోయిన మృతకళేబరాలను, చెత్తచెదారాన్ని తొలగించడానికి సైనికులను నియమించి, యుద్ధప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలను చేపట్టవలసిందని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎస్. నిర్వాణాకు, రాష్ట్ర గవర్నరు శ్రీమతి కారదాముత్తర్జికి జనతాపార్టీ రాష్ట్రశాఖ తరపున ఉపాధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుడుడాక్టర్ యిలమంచిలి శివాజీ మెమొరాండాలు సమర్పించారు.

గత శనివారంనాటి కోస్తా జిల్లాలలో ప్రత్యేకంగా కృష్ణా గుంటూరు జిల్లాలలో తుపాను ప్రళయ తాండవం చేసింది. ఈ జిల్లాలలోని తీరప్రాంతంలో సముద్రపు నీరు టాలు ఆరుమీటర్ల ఎత్తున లేచిన కారణంగా కొన్ని గ్రామాలు సముద్రంలోకి కొట్టుకుపోయాయి. కృష్ణాజిల్లా బందరు, దివితాలూకాలలో 10 వేలకు పైగా ప్రాణనష్టం సంభవించి వుండవచ్చునివారు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు

తుపాను, ఉప్పెన సంభవించిన 72 గంటల తరువాత తాము దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించామని, మృతకళేబరాలనుంచి దుర్వాసన వస్తున్నదని, ఇది ఆప్రాంతంలో అంటువ్యాధులు వ్యాపించడానికి దారితీసిందని వారు తెలిపారు దివి తాలూకాలోని హరిపురం, కోదూరు గ్రామాలలో కలరావ్యాధివల్ల అయిదుగురు వ్యక్తులు మృతిచెందినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి కృష్ణారావు తమకు తెలియజేశారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి పారిశుద్ధ్య కార్యక్రమాలాపాలు చేపట్టక పోవడం శోచనీయం.

ఉప్పెన కారణంగా గ్రామాల ప్రజలు మంచినీటి వనరులను కోల్పోయారు. ఈ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించడానికి రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం ఎటువంటి చర్యలు గైకొనకపోవటం విచారకరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సహాయక కేంద్రాలలో వున్న వరద బాధితులకు ఆ కేంద్రాలు కనీస అవసరాలను కూడా తీర్చలేక పోతున్నాయని వారు చెప్పారు.

నేటివరకు కూడా రవాణా సౌకర్యాలను పునరుద్ధరించడం జరగలేదు ఈ విపత్కర పరిస్థితులలో సహాయ కార్యక్రమాలను అమలుపరచడంలో రాష్ట్రప్రభుత్వ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు.

తుపానుకు గురైన ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాను పునరుద్ధరించడానికి కనీసం మూడు, నాలుగు వారాలు పట్టవచ్చు. యుద్ధ ప్రాతిపదికపై తక్షణం విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ సౌకర్యాలను కల్పించవలసిందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కందలాది కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించి వుండవచ్చు. కమ్యూనికేషన్లను పునరుద్ధరించిన తరువాత నష్టానికి సంబంధించి సరైన అంచనాను వేయడం జరుగుతుంది వరద బాధితులకు పెద్ద మొత్తంలో ఆర్థికసహాయాన్ని అందజేయాలని వారు కేంద్రప్రభుత్వానికి ఆ మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు. వరదబాధితులకు ఇచ్చే ఆర్థికసహాయాన్ని సంపాదించడం కోసం కేంద్ర ప్రభుత్వం తన యంత్రాంగాన్ని నియమించాలని వారు కోరారు.

భార్గవ కమిషన్ విచారణ

రాష్ట్ర పోలీసులపై సి.బి.ఐ. నిఘాకై తార్కుండే కమిటీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25— పోలీసులు డబ్బు ఆశచూపి నయాన, భయాన పాత్యులను వారికి అనుకూలంగా మార్చుకొంటున్నారని, తార్కుండే కమిటీసభ్యులు నేడు భార్గవ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

ఈవిధంగా సాక్ష్యులను పోలీసులు మార్చకుండా, వారిపై నిఘా వేయడానికి కేంద్ర గూఢచారి సంస్థను (సి.బి.ఐ) నియమించాలని కమిటి సభ్యులు జస్టిస్ భార్గవను కోరారు

పై విషయాన్ని సభ్యులు కోరుతూ, వ్రాతమూలకమైన విజ్ఞప్తి తనకు అందజేస్తే దానిని తాను పరిశీలించి కేంద్రానికి సంపాలని నిర్ణయించుకుంటే కేంద్ర ప్రభుత్వానికి పంపుతానని, కేంద్ర గూఢచారి సంస్థను వినియోగించాలన్న విషయాన్ని కేంద్రమే నిర్ణయిస్తుందని, ఆ నిర్ణయం తన పరిధిలో లేదని జస్టిస్ భార్గవ తార్కుండే కమిటీ సభ్యులకు తెలియజేశారు.

కమిషన్ అధికారాలకు లోబడి తన నుంచి పూర్తి సహాయం లభిస్తుందని శ్రీ భార్గవ తార్కుండే కమిషన్ సభ్యులకు హామీఇచ్చారు

గిరాయిపల్లి అడవులలో నలుగురిని పోలీసులు కాల్చి చంపారన్న ఆరోపణపై నిన్న భార్గవ కమిషన్ ముందు జరుగుతున్న విచారణలో సాక్షులను ప్రభుత్వ న్యాయవాది క్రాస్ పరీక్ష చేస్తున్న సందర్భంలో తార్కుండే కమిటీ సభ్యులు లేని ఈ ఏర్పాటు చేశారు. పరిచేల్లకు చెందిన శ్రీ జి. యాదవరెడ్డిని ప్రభుత్వ న్యాయవాది శ్రీ శివశంకర్ క్రాస్‌పరీక్ష చేస్తుండగా యాదవరెడ్డి తానూ మల్లారెడ్డి కలిసి వర్ల పరమయ్య ఇంటివద్దకు వెళ్ళామని చెప్పినప్పుడు తార్కుండే కమిటి తరపు న్యాయవాది శ్రీ కన్నాబిరామ్ జోక్యం చేసుకొని సాక్షి మారిపోయాడని జస్టిస్ భార్గవకు తెలియజేశారు.

తార్కుండే కమిటి సభ్యుడు శ్రీఅరుణ్ షోరే, పోలీసులు సాక్షులకు డబ్బు ఆశ పెట్టి తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, వరంగల్లులో తనకు బాలామంది ఫిర్యాదులు చేశారని చెబుతూ సాక్షులపై పోలీసుల ఒత్తిడి లేకుండా చేయడానికి కేంద్ర గూఢచారి సంస్థను వినియోగించాలని ఆయన జస్టిస్ భార్గవను కోరారు

రాష్ట్ర పౌరహక్కుల సంఘానికి చెందిన శ్రీ కాపాడి రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ కోళ్ళ వెంకయ్య, మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఓంకార్ కూడా సభ్యులపై పోలీసుల ఒత్తిడిని గురించి కమిషన్‌కు వివరించారు.

ఈ ఒత్తిడిని తొలగించకపోతే వాస్తవం బైట పడదని, పోలీసులకు భయపడి సాక్ష్యం ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడంలేదని వారు ఫిర్యాదు చేశారు ఈ విచారణ ఇలాంటి వాతావరణంలో కొనసాగితే కమిషన్ నియామకంవల్ల, ఏమాత్రం ప్రయోజనం వుండదని వారు స్పష్టం చేశారు.

గోపాలరెడ్డి, మల్లారెడ్డి, కృష్ణ, మధుకరరావులను గిరాయిపల్లి అడవులలో కాల్చి చంపినట్లు ఆరోపణపై ప్రభుత్వ తరపు న్యాయవాది శ్రీ శివశంకర్ వేసిన క్రాస్ ప్రశ్నలకు జి. యాదవరెడ్డి ఈ విధంగా సమాధానమిచ్చారు:

అంతయ్య చనిపోవడానికి 15 రోజుల ముందు నాకు మల్లారెడ్డి తెలుసు. అంతయ్య మరణానికి ముందురోజు నేను గోపాలరెడ్డిని చూశాను. మల్లారెడ్డి నన్ను గిరాయిపల్లిలోని వర్ల పరమయ్య గుడిసెకు వెడదామన్నాడు. నేనూ, మల్లారెడ్డి కలిసి వర్ల పరమయ్య గుడిసెకు వెళ్ళాము. అక్కడ తుపాకి, బాంబులు వున్నాయని చెప్పారు.

మధుకర్‌కు వేరే పేరేమైనా వుందా అని జస్టిస్ భార్గవ యాదవరెడ్డిని అడిగగా, నాకు తెలియదని జవాబిచ్చారు. మధుకర్‌కు సుబ్బారావనే మరొక పేరున్నదనగా అవునని అన్నారు

ప్రభుత్వ న్యాయవాది శ్రీ ప్రకాశరావు మరో సాక్షి శ్రీ లక్ష్మారెడ్డిని వేసిన క్రాస్ పరీక్ష చేశారు.

1976 జులై 15 వ తేదీనుంచి ఆగస్టు ఒకటవ తేదీవరకు తనను ములుగు పోలీసు స్టేషన్‌లో కస్టడీలో వుంచినట్లు లక్ష్మారెడ్డిని, సమ్మా, కృష్ణారెడ్డిని మొదటిసారి కస్టడీలో వుంచారు. బాలకృష్ణయ్య, లక్ష్మీనరసయ్యలను కూడా మొదటిసారిగా జైలుకు తెచ్చారు కృష్ణారెడ్డిని చిత్రహింసలు పెడుతున్నప్పుడు అతని అడుగులు నేను విన్నానని లక్ష్మారెడ్డి సాక్ష్యమిచ్చాడు.

తుపానువల్ల అయిదు కాలేజీలకు 50 నుంచి నూరు లక్షలవరకు నష్టం వాటిల్లినట్లు మద్రాసు యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ మాల్కరు అదిశేషయ్య తిరువిరావల్లిలో చెప్పారు.

తుపాను బాధితుల సహాయార్థం సినీనటులచే సాంస్కృతిక ప్రదర్శనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25— తుపాను బాధితుల సహాయార్థం ప్రముఖ నటులు శ్రీ ఎన్. టి రామారావు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావుల నాయకత్వంలో డిసెంబర్ 16వ తేదీనుంచి దాదాపు 15 రోజులపాటు తెలుగు సినీ కళాకారులు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతారు.

తుపానుకు గురైన జిల్లాలు మినహా ఇతర జిల్లాలలో 15 రోజులపాటు దాదాపు 12 కార్యక్రమాలు నిర్వహిస్తారు. జోరువర్షపు వీధి విధిన తిరిగి విరాళాలు సేకరించనున్నట్లు శ్రీ ఎన్. టి రామారావు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావులు నిన్న ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

తుపాను బాధితులకు విరాళాలు పంపదలచుకొన్నవారు శ్రీఎన్. టి. రామారావు, రామకృష్ణ స్టూడియోస్, గోల్కొండ చౌరస్తా, హైదరాబాద్‌కు పంపవచ్చునని, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనదలచిన కళాకారులు కూడా పైచిరునామాకు సంప్రదించవచ్చునని వారు తెలిపారు.

అక్కడికక్కడే జనతా స్టూడియోస్ శ్రీ కె. కోటేశ్వరరావు రెండు ఉంగరాలను, భాస్కర చిత్ర తరపున శ్రీ వుండవల్లి కాశయ్య 2500 రూపాయలు, విజయవాడ విజయా పబ్లిసిటిస్ 2500, శ్రీ జి డి జోషి 1001, బియోవయోనీర్ పబ్లిసిటీస్ 500, రామకృష్ణ సినీస్టూడియోస్ పబ్లిసిటీ 58, ఇతరుల నుంచి సుమారు 400 రూపాయలు వసూలయ్యాయి

ముఖ్యమంత్రి సహాయనిధి: ఆంధ్రబ్యాంకి సౌకర్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 25— ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రుల సహాయనిధికి విరాళాలను బ్యాంకి డ్రాఫ్టుల రూపంలో పంపగోరినవారికి డ్రాఫ్టుకమిషన్ లేకుండా డ్రాఫ్టులనివ్వడానికి ఆంధ్ర బ్యాంకి నిర్ణయించింది. ఈ సౌకర్యం దేశమంతటా గల ఆంధ్ర బ్యాంకి శాఖలలో లభిస్తుంది

తుపాను బాధితులకు సత్వర సహాయానికై శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 25— "తుపాను ప్రళయ భీకరం, గుడిపెలను నేలమట్టం చేసింది. ఆస్తులు ధ్వంసం చేసింది కనీవినీ ఎరుగని విధంగా ప్రకృతీప్రళయాన్ని సంభవించేసింది" అని గుంటూరు, ప్రకాశం జిల్లాలలో తుపాను దెబ్బతిన్న ప్రాంతాలను నిన్న సందర్శించి ఇక్కడికి వచ్చిన అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

గుంటూరు పట్టణంలోని శివరామ్ నగర్, ఇందిరానగర్, పాత గుంటూరు రామిరెడ్డిపేట ప్రాంతాలు, హిందూ కాలేజీలో నిర్వాసితుల శిబిరాలు సందర్శించి వారిని పరామర్శించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఉదయం నుంచి నేను ఒంగోలులో బయలుదేరి గుంటూరు వరకు చేసిన పర్యటనలో నాకు ఎక్కడా సరిగా వున్న ఒక్క పూరిల్లు అయినా కనిపించలేదు.

జిల్లా కలెక్టర్, అధికారులు సహాయ కార్యక్ర

తుపానుకు గురైన చేతివృత్తులవారికి ఖాదీబోర్డుచే 25 లక్షల సహాయం

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 25 — కోస్తా జిల్లాలలో గత శనివారం నాడు సంభవించిన తుపాను బీభత్సానికి గురైన చేతివృత్తుల వారికి 25 లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం కల్పించడానికి రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల బోర్డు నిర్ణయించింది.

తుపాను వల్ల దెబ్బతిన్న ఐదు కోస్తా జిల్లాలలోని 1500మంది చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినట్లు బోర్డు చైర్మన్ శ్రీ వి. శ్రీరాములు వెల్లడించారు. ప్రస్తుత బీభత్సపరిస్థితిని ఎదుర్కొనడానికి అదనపు నిధులను విడుదల చేయవలసిందని కోరడం కోసం తాని మధ్యాహ్నం బొంబాయి బయలుదేరివెళ్ళి ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్‌ను కలుసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు.

ఒకరోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వడానికి బోర్డు ఉద్యోగులు ముందుకు వచ్చారని. ముఖ్యమంత్రి వరద బాధితుల సహాయనిధికి బోర్డు అయిదువేల రూపాయలు విరాళంగా ఇస్తున్నదని శ్రీ శ్రీరాములు చెప్పారు.

సన్మానం

శ్రీకాకుళం, నవంబరు 25— ఇటీవల శ్రీకాకుళం జిల్లా వరవన్న పేటకు చెందిన వెదుళ్ళ వలసలో జరిగిన ఆంధ్రరాష్ట్రావతరణోత్సవాలలో గ్రామ ప్రజల తరపున "కృషిక్ పండిత్" శ్రీ కరిమి సుబ్బయ్య నాయుడు ఏసి సంగీత దర్శకులు, సుకుమార్ ఆర్కెస్ట్రా అధినేత శ్రీ బండారు చిట్టిబాబును బంగారు పతకం బహూకరించి సన్మానించారు. ఈ సభకు శ్రీ టి. వి. శివరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా నెహ్రూ యువక కేంద్ర యూత్ ఆర్గనైజర్ శ్రీ పి. దొరస్వామి నాయుడు పాల్గొన్నారు.

యలమంచిలి ప్రాంతంలో హెలికాప్టరు ద్వారా ఆహార సరఫరా

విశాఖపట్నం, నవంబరు 25— యలమంచిలి చుట్టు ప్రక్కల వరదలో చిక్కుకుపోయిన 50 గ్రామాల ప్రజలకోసం విశాఖపట్నం నౌకాశ్రయానికి చెందిన హెలికాప్టర్ ద్వారా 4700 ఆహారపు పొట్లాలను పంపేశారు. వరదలలో చిక్కుకుపోయిన ఇరవై మందిని హెలికాప్టరు ద్వారా రక్షించారు. అయిదు గ్రామాలలోని ప్రజలకు ప్రథమ చికిత్స వగైరా సదుపాయాలు కలుగజేశారని తెలిసింది.

కారడానది పొంగి అనేకచోట్ల గండ్లు పడి వరద రావడంవలన యలమంచిలి చుట్టు ప్రక్కల ఇరవై గ్రామాలకు ఇతర ప్రాంతంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ ప్రాంతంలో 22వ తేదీ నుంచి నౌకాశ్రయ హెలికాప్టరు ద్వారా సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నది

వైస్-ఛాన్సలర్ అధ్యక్షతన సహాయ సంఘం ఏర్పాటు

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతన విశాఖపట్నంలో తుపాను బాధితుల సహాయ సంఘాన్ని ఏర్పాటు చేసినట్టు ఆంధ్రజ్యోతి ప్రతినిధి తెలియజేస్తున్నారు.

విశాఖపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ బుర్రా సూర్యనారాయణశాస్త్రి, పార్లమెంటు సభ్యులు శ్రీ డి. సత్యనారాయణ ఈ సంఘానికి ఉపాధ్యక్షులు, కార్యదర్శిగా శ్రీ ఎస్. అళ్వారుదాసు, కోశాధికారిగా శ్రీ జస్వంత్ సింగ్ ఎన్నికయ్యారు వట్టణంలోని వివిధ సేవాసంస్థల ప్రతినిధులు ఇందులో వున్నారు. రాష్ట్రం రూపంగాను, బట్టల రూపంలోను విరాళాలు ఇవ్వవలసిందిగా ప్రజలకు సంఘం విజ్ఞప్తి చేసింది.

నగదు రూపంగా ఇచ్చే విరాళాలను ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో శ్రీ జస్వంత్‌సింగ్‌కు వస్త్రాలు, మందులు విరాళంగా ఇచ్చేవారు మహారాణి పేటలో శ్రీ డి. గోపాల స్వామికి, మెసానిక్ లాడ్జికి చెందిన శ్రీజి ఎస్. కె. ఆర్యకు అందజేయాలని సహాయ సంఘం విజ్ఞప్తి చేసింది

వితరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 25— ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలోని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ డి. శివరామరాజు శాసనసభ్యుడుగా తనకు వచ్చే నెలరోజుల వేతనాన్ని ముఖ్య మంత్రి తుపాను బాధితుల సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు

కొంతమంది విద్యార్థులను అరెస్టు చేసినందుకు నిరసనగా విద్యార్థులు సమ్మెచేసినందుకు మద్రాసు నగరంలోని అయిదు కాలేజీలను మూసివేశారు.

మధిర తాలూకా ఆత్కూరు గ్రామంలో తుపాను దెబ్బకు పడిపోయిన హరిజన గృహాలు

నెల్లూరు, కావలిలలో అధ్యయన కేంద్రాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, నవంబరు 25— నెల్లూరు, కావలిలలో రెండు అధ్యయన కేంద్రాల ఏర్పాటుకు యూనివర్శిటి గ్రాంట్స్‌కమిషన్ అనుమతించింది

ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు, ప్రయోజనకరంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు, కరస్పాండెన్సు కోర్సుల విద్యార్థులకు ప్రయోజనం కల్పించడంకోసం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్ సిఫారసు చేసినవిధంగా వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన అనేక ప్రశ్నలు ఈ కేంద్రాలలో వుంటాయి.

ఈ అధ్యయన కేంద్రాలు గ్రంథాలయాల మాదిరిగా పని చేస్తాయి, విద్యా సంస్థల పనివేళల తరువాత ఈ కేంద్రాలు పనిచేస్తాయి. దీని వల్ల విద్యార్థులు, వివిధ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చు.

రైల్వే ప్రయాణికులకు ఆహార సదుపాయాలు

గత శనివారం నాడు సంభవించిన తుపాను బీభత్సం కారణంగా నెల్లూరు జిల్లాగుంటూరు గూడూరు రైల్వే స్టేషనలో చిక్కి పేసిన రైళ్ళలోని ప్రయాణీకులకు జిల్లా కలెక్టరు శ్రీ సి. అర్జునరావు ఆహార, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేశారు

రైళ్ళరాక పోకలకు అంతరాయం ఏర్పడిన కారణంగా ఈ రైల్వే స్టేషన నుంచి విజయవాడ వెళ్ళే ప్రయాణీకులకోసం ప్రత్యేక ఆర్. టి. సి బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.

[illegible] సివిల్ సప్లయిస్ అధికారి శ్రీ వి. ఎస్. [illegible] డి ఓ శ్రీయుత సత్యనారాయణ, [illegible] సి డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ వెంకటేష్ భోజన వసతి, ప్రయాణీకులను చేరవేసే ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సహాయ కార్యక్రమాలలో గ్రామీణాధికారుల తోడ్పాటుకై విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, నవంబరు 26— కోస్తా జిల్లాలలో వరద బాధితులకోసం అమలు పరచే సహాయ కార్యక్రమాలలో అధికారులకు తోడ్పడవలసిందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు ఆ జిల్లాలలో పనిచేసే గ్రామీణాభివృద్ధి శాఖాధికారులకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి వరదబాధితుల సహాయ నిధికి మొదటిదఫా విరాళంగా ఆయన 116 రూపాయలు పంపారు, రాష్ట్రసంఘానికి తెలియజేస్తూ సాధ్యమైనంతవరకు విరాళాలు పంపవలసిందని ఆయన జిల్లా యూనిట్లను కోరారు.

తుపానునిధికి విశాఖ పోర్టు సిబ్బంచే లక్ష రూపాయల విరాళం

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 25 — విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఏర్పాటు సమావేశంలో ముఖ్యమంత్రి తుపాను నిధికి లక్ష రూపాయల విరాళాన్ని తక్షణమే పంపడానికి నిర్ణయించింది విశాఖపట్నం పోర్టులో పనిచేసే సిబ్బంది ఒకరోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వడానికి అంగీకరించారు ఆ వేతనాల మొత్తం సుంచే ఈ లక్షరూపాయలు ఇస్తున్నారు.

హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ విశాఖపట్నం సిబ్బంది ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్సు, కామర్సు, లా తరగతులకు చెందిన విద్యార్థి సంఘాల ప్రారంభోత్సవాలకు అయ్యే ఖర్చును తుపాను నిధికి విరాళంగా ఇవ్వాలని ఆయా విద్యార్థి సంఘాల వారు నిర్ణయించారు. తుపాను నిధికి విద్యార్థులు చురుకుగా విరాళాలు వసూలు చేస్తున్నారు.

ఆనకాపల్లి ప్రాంతాలలో వరదలో చిక్కుకున్న గ్రామాలవారి అభ్యర్థన మీద విశాఖపట్నం పోర్టుట్రస్టువారు రెండు పడవలను, ఆరుగురు సిబ్బందిని పంపి వరద నీటిని పంపులతో తోడివేసి ప్రజలకు సహాయపడ్డారు.

నెల్లూరులో వస్త్ర విక్రేతల హర్తాళ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, నవంబరు 25—అటువ్యాపారి ఇబ్బందులను తొలగిస్తూ ఇటు వినియోగదారుకు సహాయం చేస్తూ ఉభయ తారకమైన వస్త్రధోగట్టి అమ్మకపు ధరను వస్త్రాలపై ముద్రించడం అవసరమని ఇటీవల కేంద్రప్రభుత్వానికి వినతిపత్రాన్ని నెల్లూరు జిల్లా కలెక్టరు ద్వారా నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ సోమిశెట్టి చిన కాశయ్య సమర్పించారు.

నెల్లూరు హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ వెలంపల్లి కృష్ణయ్య మిల్లు వస్త్రాల మీద అమ్మకపు ధరను ముద్రించవలసిన ఆవశ్యకతను జిల్లాకలెక్టరుకు విశదీకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపమన్న వినతిపత్రాన్ని అందజేశారు.

నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యవర్గం తీర్మానం ప్రకారం పట్టణంలోని వస్త్రవ్యాపారస్తులు పూర్తి హర్తాళ్ చేశారు.

తుపాను దెబ్బతిన్న జిల్లాలలో సహాయక కార్యక్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25 — తుపానుకు గురయిన ప్రాంతాలలో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్లు పంపిన నివేదికలు ఈ దిగువ విధంగా వున్నాయి.

గుంటూరు జిలాలో 1172 మంది మృతి చెందినట్లు తెలుస్తున్నది.

జిల్లాలో 72 శిబిరాలను ప్రారంభించారు. వీటిలో 50 వేలమందికి ఆశ్రయం కల్పించారు. ఇంతవరకు 6282 క్వింటాళ్ళ బియ్యం పంపిణీ చేశారు. దాదాపుగా ఇరవై లక్షల మంది తుపాను దెబ్బతిన్నారు. మూడు లక్షల ఇళ్ళు దెబ్బతిన్నాయి. బాపట్ల తాలూకాలో 3538 మందికి గాయాలైనాయి. 10,620 పశువులు మృతిచెందాయి.

కృష్ణాజిల్లాలో 6706 మంది మృతి చెందారు. జిల్లాలో 35 సహాయ శిబిరాలను ప్రారంభించి యాభై వేల మందికి ఆశ్రయం కల్పించారు. ఇంతవరకు 25లక్షల రూపాయలను పంపిణీచేశారు. నలభై టన్నుల బియ్యాన్ని, 15 టన్నుల రొట్టెను పంపిణీ చేశారు.

పదివేల చీరలు, రోపతులు నిర్వాశ్రయులకు పంచారు. జిల్లాలో 1,75,001 ఇళ్ళు దెబ్బతిన్నాయి. పది లక్షల మంది తుపాను దెబ్బకు గురైనారు.

నల్గొండ జిల్లాలో లక్ష ఎకరాల పంట ధ్వంసం

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

నల్గొండ, నవంబరు 25— మొన్నటి పెనుతుపానుకు నల్గొండ జిల్లాలో వున్న అయిదు లక్షల ఎకరాలకు లక్ష ఎకరాలలోని ఖరీఫైరు వామరూపాలు లేకుండా పోయినది.

ముఖ్యంగా హుజూర్‌నగర్ తాలూకాలో ఎనిమిదివేల ఎకరాలలో ప్రత్తి, ఎనిమిది వేల ఎకరాలలో చెరకు, వియ్యి ఎకరాలలోని మిర్చి పూర్తిగా ధ్వంసమయి పోయినది.

వరికి కలిగిన నష్టం అపారం. కోసిన పన సేటికి నీట తేలుతూనే వున్నది

సుమారు ఆరు కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లి వుండునని శాసనసభ్యులు శ్రీ జితేంద్రారెడ్డి అంచనా వేశారు.

పెద్ద పైరైనకొద్దా వర్షానికి సాగరు నీటిని వదలవలసినని అయిన విజ్ఞప్తిచేశారు.

తుపాను దెబ్బకు కోదాడులో ఇరువురు వ్యక్తులు చనిపోయారు

మూడు పశువులు మరణించాయి. జనం భీతావహులై వున్నారు.

సహాయ కార్యక్రమాలకు విరాళాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, నవంబరు 25— ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాల సందర్భంగా యేర్పేడు గ్రామంలో నిర్మించబడుతున్న మహిళా మండలి భవనానికి శ్రీకాళహస్తి సమితి స్పెషలాఫీసర్ శ్రీ ఎం. హనుమంతరావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి యేర్పేడు సర్పంచ్ శ్రీ ఎస్. రామచంద్ర నాయుడు అధ్యక్షత వహించారు.

మహిళా, శిశుసంక్షేమ శాఖాధికారి శ్రీమతి ఎ. లక్ష్మీదేవి, స్వాగతంపలికారు. బి. డి. ఓ. ఇన్‌చార్జి శ్రీ వి. దొండారావు మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. మణిలమ్మ, శ్రీయుతులు టి. ఎన్. జయరామరెడ్డి, ఎన్. సుబ్బయ్య, వి. రామకృష్ణయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి లక్ష్మీదేవి వందనసమర్పణ చేశారు.

మహిళామండలికి భవనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి నవంబరు 25— ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాల సందర్భంగా యేర్పేడు గ్రామంలో నిర్మించబడుతున్న మహిళా మండలి భవనానికి శ్రీకాళహస్తి సమితి స్పెషలాఫీసర్ శ్రీ ఎం. హనుమంతరావు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి యేర్పేడు సర్పంచ్ శ్రీ ఎస్. రామచంద్ర నాయుడు అధ్యక్షత వహించారు.

మహిళా, శిశుసంక్షేమ శాఖాధికారి శ్రీమతి ఎ. లక్ష్మీదేవి, స్వాగతంపలికారు. బి. డి. ఓ. ఇన్‌చార్జి శ్రీ వి. దొండారావు మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. మణిలమ్మ, శ్రీయుతులు టి. ఎన్. జయరామరెడ్డి, ఎన్. సుబ్బయ్య, వి. రామకృష్ణయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి లక్ష్మీదేవి వందనసమర్పణ చేశారు.

తుపాను మరణాల సంఖ్యపై పరస్పర భిన్నమైన అంచనాలు

హైదరాబాద్, నవంబర్ 25 — మొన్నటి తుపానులో కృష్ణా, గుంటూరు జిల్లాలలో మరణించిన వారి సంఖ్య దాదాపు ఎనిమిదివేల మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటుండగా, ఇతర అంచనాలు ఇందుకు భిన్నంగా మరింత ఎక్కువగా వున్నాయి.

కృష్ణాజిల్లా దివి తాలూకాలో 12 వేల మందికి పైగా మరణించినట్టు తాలూకా గ్రామీణ పేద ప్రజల సంఘం వారు చెబుతున్నారు.

కాగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు తుపానుకు గురిఅయిన ప్రాంతాలలో పర్యటించి మొన్న ఇక్కడికి వచ్చారు. కృష్ణాజిలాలోని ఇరవై మత్స్య కార్మికుల గ్రామాలలోని మొత్తం 30 వేల మందిలో కేవలం ఇరవై శాతం మంది మాత్రమే బ్రతికి బయటపడినట్టు వీరు చెబుతున్నారు.

మహబూబ్‌నగర్‌లో బాలల దినోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, నవంబరు 25— స్థానిక పురపాలక మందిరంలో జవహర్ బాలభవన్ వారు బాలల ద్వితీయ సంగీత నాటకోత్సవాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి శ్రీ డి కె. సత్యారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ టి. గోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ బహుమతి ప్రదానం చేశారు.

పోలీస్ క్రీడా మైదానంలో ఏర్పాటయిన విద్యార్థుల ర్యాలీ కార్యక్రమాలలో స్థానిక పాఠశాలలన్నీ పాల్గొన్నాయి.

జిల్లా విద్యాశాఖాధికారి కుమారి కె. కాదాదేవి మాట్లాడారు.

మహబూబ్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో "బాలభారతి"పాఠశాలనిఏర్పాటు చేశారు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, త్యాగరాజ గాన సభాధ్యక్షులు శ్రీ వి. గోపాలం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. చంద్రయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బాలలను తీర్చిదిద్దడంలో శ్రీమతి లక్ష్మీ కుమారి జ్యోతిర్లత ఎంతో కృషిచేశారని జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ చతుర్వేది కొనియాడారు.

రిక్షా సంఘం ఏర్పాటు

విశాఖపట్నం, నవంబరు 25—శ్రీ టి. ఎస్. భగవాన్‌దాస్ గౌరవ అధ్యక్షులుగా కొంత మంది రిక్షా కార్మికులు ఇక్కడ జనతా రిక్షా కార్మికుల సంఘం మొన్న ఏర్పాటు చేసుకొన్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. నాయక్‌న్న, కార్యదర్శిగా శ్రీ వి. సూర్యనారాయణ ఎన్నికయ్యారు.

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, నవంబరు 25—

బంగారం	701-00
వెండి	1,270-00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, నవంబరు 25—

పేరుపెనగ గింజ	265-00
పేరుపెనగ నూనె	750-00
పేరుపెనగ పిండి	95-00
నువ్వుల నూనె కిలోలు	800,00
ఆముదం విడిగా కిలోలు	700,00
కొబ్బరినూనె టన్ను 16.066కిలోలు	287,50

ది ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ)
మిల్క్‌పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ

టెండరు నోటీసు

నెం. 19580/A 8/77

విజయవాడ, మిల్క్‌పౌడర్ ఫ్యాక్టరీలో దిగువన తెలియపరచబడిన పని చేయుటకుగాను సీలుచేసిన టెండర్లు 30-11-77 తేదీ వరకు దిగువ సంతకము దారునిచే కోరబడుచున్నవి.

"ప్రతిసారి మూడు రంధ్రములలో (మొత్తం ఆరు రంధ్రములు) పంచింగ్ మరియు సోల్డరింగ్‌లతో పహా, 50% సోల్డరింగ్ మెటీరియల్ డబుల్ గాని ప్యాకింగ్‌తో సోల్డరింగ్, గ్యాప్ ప్యాకింగ్ యూపిఎల్ నుంచి లోడింగ్ మరియు అన్‌లోడింగ్ టిన్నులకు స్క్రీన్ పెయింటింగ్"

నైట్రోజన్‌గాని, స్క్రీనింగ్ ఇంక్ అధికారులకు పన్లయి చేయబడును.

టెండరు ఫారములు కొరకు సెల్ఫాడ్రెస్డ్ కవర్ రు 10-40 లు (పదిరూపాయల నలుబది పైసలు మాత్రము) చెల్లించి, జనరల్ మేనేజర్, మిల్క్‌పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ వారి కార్యాలయము నుండి 1-12-77 మధ్యాహ్నం గం 3-00 ల నాటికి లేదా ఆలోపు కార్యాలయము పనిచేయు గంటలలో పొందవచ్చును. నీలుచేసిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 2-12-77 మ. గం. 3.00 లు వరకు అయి వున్నది. అదేరోజు సా. గం. 4-00 లకు టెండర్లు తెరువబడును.

ప్రతి టెండరులో పాటు రు 1 000/-లు ఎర్నెస్టుమనీ డిపాజిట్ జతపర్చాలి దానికిగాను "జనరల్ మేనేజర్, మిల్క్‌పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ వారిపేర డ్రాఫ్టు తీసుకోవాలి.

ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు నిరాకరించు అధికారము, పత్రికా ప్రకటన చేయకుండా తేదీలు పొడిగించు అధికారము జనరల్ మేనేజరు రిజర్వు చేసుకొని వున్నారు. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు, టెండరు ఫారము అరిదు వాపసు ఇవ్వబడదు.

జనరల్ మేనేజరు

UPSC Advt. No. 48

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. Four Professors (1 Each in Epidemiology, Health Education, Public Health Admn & Physiological & Indstrl Hygiene), All India Instt of Hygiene & Public Health, Calcutta, Health & F.W. Min. (Posts pmt. apptt initially on temp basis). (Post of Professor of Epidemiology resvd for ST failing unresvd).
Pay : Rs. 1800-100-2000-125/2-2250 plus NPA @ Rs. 600/-p.m. Age : Not exceeding 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad deg in Public Health, i.e. M.D. with Public Health, D.Sc. (Public Health), Dr. P.H. or eqv. (iii) 12 yrs standing in the profession with 6 yrs exp as Associate Professor/Asstt Professor/Reader in a Medical College/Teaching Instn after the post-grad deg qual out of the aforesaid 12 yrs standing.
2. Four Jt Dirs, Grade II of the Indian Economic Service, Deptt of Personnel & A.R., Home Min. (Posts temp likely to be retained on pmt basis) (1 post exclusively resvd for SC). (1 post resvd for ST failing for SC).
Pay : Rs. 1500-60-1800. Age : Pref below 45 yrs on 1.1.1977. Relaxable for Govt Servants at the Discretion of UPSC. EQ : (i) 2nd Cl Master's Deg in Economics or Statistics or Agril Economics or Commerce. (ii) 8 yrs exp in Res/Investigation in Economics and/or Commerce in recog Instns or Govt Deptts or Commrcl concerns of repute. (iii) Evidence of original res or field work in Economics, and/or Commerce.
3. One Physician (Haematology), Specialist Grade II of the CHS, Health & F.W. Min. (Post temp likely to continue on long term basis).
Pay : Rs. 1100-50-1500-EB-60-1800 plus NPA @ 1 to 3 stages = Rs. 300 4 to 6 stages = Rs. 350, 7 to 9 stages = Rs. 400, 10 to 12 stages = Rs. 450, 13 to 14 stages = Rs. 500 p m Age Not exceeding 45 yrs. EQ (i) A recog medical qual. (ii) M.D./M.R.C.P. in Medicine with 2 yrs special trg in Deptt of Clinical Haematology.
4. One Staff Surgeon (Dental), DGHS, Health & F.W. Min. (Post temp likely to continue indef).
Pay : Rs. 1300-50-1700 plus NPA @ Rs. 300 p.m. for 1st stage; Rs. 350 p.m. for the next 2 stages; Rs. 400 p.m. for next 2 stages; and Rs. 450 p.m. for last 4 stages. Age : Not exceeding 40 yrs EQ : (i) A qual included in Part I or Part II of the Schedule to the Dentist Act, 1948 (16 of 1948). (ii) Post-grad qual in Dentistry. (iii) About 7 yrs' exp of Dental Work in a Hospital or in private practice. (iv) Shd be regd with a Dental Council.
5. Three Dy Dirs of Mines Safety (Mech), D'te Gen of Mines Safety, Dhanbad, Labour Min. (1 post pmt, apptt initially on temp basis & 2 posts temp likely to continue indef). (1 temp post exclusively resvd for SC).
Pay : Rs. 1200-50-1700. Age : Not exceeding 40 yrs. EQ : (i) Deg in Mech Engg or eqv qual. (ii) About 8 yrs pract exp in Mech & Mining Engg of which about 4 yrs shd have been in respon position in an Indstrl installation or in an Engg workshop. 2 yrs exp in respon position aforesaid shd have been obtained in the practice of mech engg in direct relation to plant & equipment used in mines.
6. Four Asstt Industrial Designers (i) Mech Appliances and/or Builders' Hardware—One Post. (ii) Electronic and/or Elect Appliances—One Post. (iii) Leather Items—One Post and (iv) Plastic Items—One Post), S.I.D.O., Industry Min. (Posts pmt, apptt on temp basis) (1 post resvd for SC).
Pay : Rs. 1100-50-1600. Age : Not exceeding 45 yrs. EQ : (i) Deg or eqv Dip in Indstrl Design or in Art (Indstrl Design/ Sculpture) or eqv. (ii) 5 yrs exp in Indstrl designing with particular reference to the application of artistic & aesthetic values to be designing of Indstrl products in Central/State Govt Deptts/Orgns or in a well established firm.
7. Four Dy Dirs (Inspection)/Dy Dirs (Accounts), Deptt of Company Affairs, Law Min. (Posts temp likely to continue indef).
Pay : Rs. 1300-50-1700. Age : Not exceeding 40 yrs. EQ : Chartered Accountant/Cost & Works Accountant with 8 yrs exp as Chartered Accountant/ Cost & Works Accountant pref with Jt Stock Coys or with 8 yrs exp of administering Coy Law Legislation in a Govt Deptt connected with the admn of the Coys Act, 1956.
8. One SSO, National Research Lab for Conservation of Cultural Property, Deptt of Culture. (Post temp).
Pay : Rs. 1100-50-1600. Age : Not exceeding 45 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Chemistry or eqv. (ii) Exp of analysis of alloys, silicates & knowledge of insecticides, fumigants & plastics. (iii) 7 yrs exp in respon post in the application of Chemistry in the exam analysis & conservation of art objects of Cultural property.
9. One Goshala Development Offcr, Delhi Admn. (Post temp). (Resvd for SC failing unresvd).
Pay : Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age : Not exceeding 35 yrs. EQ : (i) Deg or eqv Dip in Vet Sc or Animal Husbandry. (ii) Post-grad trg in any branch of Animal Husbandry. (iii) 3 yrs expof pract working in connection with Livestock.
10. One Chemist, Central Water Lab, W & M Min. (Post temp likely to become pmt).
Pay : Rs. 650-30-740-35-880-EB-40-960. Age : Not exceeding 30 yrs. EQ : (i) M.Sc. deg in Chemistry or Bachelor s deg in Chemical Engg or Bio-chemical Engg or eqv. (ii) 3 yrs exp in a teaching, res or Govt Lab.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS FOR THE ABOVE POSTS IN UPSC OFFICE : 26.12.1977 (9.1.1978 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

★ For application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011 with unstamped self-addressed envelope (23X10cm) giving name of post, item & Advt No. Application forms can also be obtained across the counter from (a) University Employment Bureaux, (b) Secretaries, State Public Service Commissions, (c) Officers of Union Territories of Andaman & Nicobar Islands, Port Blair, Govt. of Mizoram, Aizawl, Govt. of Pondicherry, Pondicherry, Govt. of Goa, Daman & Diu, Panaji, Asstt. Employment Officer, Lakshadweep, Kavaratti, Arunachal Pradesh Administration, Itanagar and (d) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Pasighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati & Calicut. These are also available at the Reception Counter of the U.P.S.C.
★ Candidates belonging to Scheduled Castes/Scheduled Tribes communities may also ask for form of Caste Certificate along with their request for application forms.
★ Age on 26.12.1977 (age concession for displaced persons, SC, ST & Govt. servants unless stated otherwise).
★ Qualifications relaxable for the above posts at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Fee in Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application duly filled in. Candidates abroad pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application. The fee should in no case be enclosed with request for application forms.

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; RESVD—Reserved; EQ—Essential Qualifications

STENOGRAPHERS EXAMINATION 1978
TO BE HELD ON 26TH MARCH, 1978.
Notified on : 19th November, 1977
Closing date : 2nd January, 1978 (16th January, 1978 for candidates abroad).
Details and forms for the examination obtainable from Secretary on payment of Rs. 2/- either by M O. or by Crossed Indian Postal Orders payable to Secretary, Union Public Service Commission at New Delhi General Post Office or on cash payment at Union Public Service Commission counter.
Request for supply of application form and full particulars of the examination by post must reach the office of the Commission before 26.12.1977. However, the form may be had personally from the counter in the office of the Commission up to 2.1.1978.

COMBINED EXAMINATION (1978) FOR APPOINTMENT TO MEDICAL POSTS IN THE RAILWAYS AND ORDNANCE FACTORIES HEALTH SERVICE
TO BE HELD ON 14TH MARCH, 1978.
Notified on : 29th October, 1977
Closing date : 19th December, 1977 (2nd January, 1978 for candidates abroad).
Details and printed application forms for the examination obtainable from Secretary on payment of Rs. 2/- either by M.O. or by Crossed Indian Postal Orders payable to the Secretary, Union Public Service Commission at New Delhi General Post Office or on cash payment at Union Public Service Commission counter. Requests for supply of application form and full particulars of the examination by post must reach the office of the Commission before 12.12.1977. However, the forms may be had personally from the counter in the office of the Commission upto 19.12.1977. Applications on printed form only will be entertained. The number of vacancies to be filled on the results of the examination is expected to be 120.

Advt. 560 (40)/77

ఆంధ్రప్రదేశ్ హెవీ [illegible] ఇంజనీరింగ్ లిమిటెడ్
(ఎ.పి.ఐ.డి.సి అనుబంధ సంస్థ)

కావలెను

దిగువ తెలియపరచినవాడు వెంటనే కావలయును.

ఫోర్మెన్ (మెయింటినెన్స్)

విజయవాడలోని వారి ప్రొడక్షన్ సెంటరుకు
జీతపు స్కేలు: రు 750—30—990—40—1150
వయోః పరిమితి: 35 సంవత్సరములు.

అర్హతలు & అనుభవము: ఇంజనీరింగ్ ఇండస్ట్రీలో డివిలోపైన మెయింటినెన్స్ డిపార్టుమెంట్‌లో కనిసం రెండు సంవత్సరముల అనుభవముతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ లేదా 8 సంవత్సరముల అనుభవముతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా హోల్డరు. స్పేర్ పార్టుల ప్లానింగ్, స్టోరింగ్ వగైరాలతో పాటు బ్రేక్-డ

ఉప్పెన బారి నుంచి బ్రతికి బయటపడిన దివిసీమ ప్రజలను అవనిగడ్డలో రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి గురువారంనాడు పరామర్శించి, కష్టసుఖాలు విచారిస్తున్న దృశ్యం

నాగావళినది వరద నీటిమట్టం తగ్గుముఖం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, నవంబరు 25 — ప్రమాద స్థాయిని మించి ఒక అడుగు ఎత్తున ప్రవహించినవనాగావళినదివరదనీటిమట్టంమొన్న తగ్గుముఖం పట్టింది. వరదవల్ల పూర్తిగా దెబ్బతిన్న పాలకొండ, పాలూరుతాలూకాలలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి.

పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం తాలూకాలలో పెద్ద నష్టం సంభవించలేదు. పరిస్థితి అదుపులో వుంది.

సువర్ణముఖి, వేగావతి, వొట్టిగెడ్డ నాగావళి నదులు పొంగి జిల్లాలోని లక్ష ఎకరాలను వరద తాకిడికి గురిచేసినప్పటికీ, 50 వేల ఎకరాలలోని పంట మాత్రమే దెబ్బతిన్నది.

వరద నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో మునిగిపోయిన పొలాలలోని పంటలు తేరుకొంటున్నాయి. వరదల వల్ల పాలకొండ తాలూకాలోని బూర్జ, గుత్తవెళ్ళి, వదిమ, అన్నవరం, గోపాలపురం బితివాడ, ఇతర గ్రామాలు బాగా దెబ్బతిన్నాయి.

దేవకవాడ గ్రామం సమీపంలో ఒక రోజుపాటు గుట్టపై తలదాచుకున్న 10 మంది గొర్రెల కాపరులను రెవిన్యూ అధికారులు రక్షించారు. వల్లపు ప్రాంతమైన వజ్రపు, అన్నవరం గ్రామాలప్రజలను పోలీసులు, రెవిన్యూ అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరదల వల్ల పాలకొండ తాలూకాలో వరి లక్షల రూపాయల నష్టం సంభవించినట్లు అంచనా.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.కె. పట్నాయక్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. కోటేశ్వరరావు ఇతర జిల్లా అధికారులు వరదలకు గురైన ప్రాంతాలను సందర్శించారు. పాలకొండలో ఇళ్ళుకూలి ఎనిమిది సంవత్సరాల బాలిక మృతి చెందింది.

జిల్లా కలెక్టర్ వరద హెచ్చరిక చేసిన తరువాత డిప్యూటీతహసీల్దారు శ్రీ కె. సి. సత్యనారాయణ, ఇతర పోలీసుఅధికారులు అప్రమత్తతతో వ్యవహరించి, వల్లపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించినందువల్ల ప్రాణనష్టం సంభవించలేదు.

తుపాన్ నిధికి ఫిలిం ఛేంబర్ విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 25— ఆంధ్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గం విన్న, ఇక్కడి అత్యవసరంగా సమావేశమై తుపానులో వేలాదిమంది ఆస్తులను ప్రాణాలను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది వారికుటుంబాలకు సానుభూతిని తెలియ పరిచింది చలనచిత్ర పరిశ్రమలో సంబంధమున్న వారందరికి నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు తుపాను విధికి ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...

అందుకే

ఏరిస్ ఎగ్రొమిన్

ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం- మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రొమిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారత దేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రొమిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రొమిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రొమిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

ఇంకా వివరాలకు వ్రాసేందుకు :
ఏరిస్ ఎగ్రొవెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పి.బి. బాక్స్ నం. 9417, బొంబాయి 400 093

Grant.41 TL

డిస్ట్రిబ్యూటర్లు * నాపా రామయ్య & సన్స్, విజయవాడ-2 * మహాలక్ష్మి అగ్రో - వెట్ ఇండస్ట్రీస్, గుంటూరు-1. * పి.హెచ్. యజ్ఞయ్య & సన్స్, సికింద్రాబాద్ - 500 003. * ఎదిరి ఆదిశేషయ్య, కర్నూలు. * కనకపూర్ణ ఫెర్టిలైజర్స్, ఖమ్మం. * జి. కొండారెడ్డి & కం, మహబూబ్‌నగర్. * విజయ ఏజెన్సీస్, వరంగల్. * కామదేను అగ్రో సీడ్స్, రాయచోటి. * రైతుబంధు సీడ్స్ & అగ్రో సర్వీసెస్, మదనపల్లి. * రామకృష్ణా ఫర్టిలైజర్స్, నెల్లూరు. పాడిగర్ గిరెప్పశెట్టి & సన్స్, ఆదోని. డీలర్లు : సాయిబాబా ఏజన్సీస్, విజయనగరం * ఎ. వి. నారాయణరావు & కంపెనీ, విజయనగరం.

ప్రాతినిధ్యము లేని ప్రాంతములకు డీలర్లు కావలెను.

గుంటూరు నల్లచెరువు ప్రాంతంలో నివసించే ఒక కుటుంబంలో కుటుంబ యజమాని తుపాను దెబ్బకు మరణించగా మిగిలినవారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దృశ్యం

అవనిగడ్డలో ఉప్పెన బాధితులకు పాలు సప్లయి చెస్తున్న దృశ్యం

గుప్పెడు మెతుకులకోసం నిరీక్షిస్తున్న గుంటూరు తుపాను బాధితులలో కొందరు

గూడూరులో గుర్తు తెలియని శవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు నవంబరు 25— గూడూరు త్యాగరాయ వీధిలో బ్రాంచి పోస్టాఫీసు ప్రక్కనున్న చిన్న సందులో గుర్తు తెలియని శవం ఒకటి కనిపించింది. సమీపంలో నివసిస్తున్న శ్రీ దుగ్గిన రవీంద్ర కుమార్ మొన్న తెల్లవారు ఝామున ఈ శవాన్ని చూచి పోలీసులకు తెలియ పరచారు. మృతుని వయస్సు సుమారు 60 సంవత్సరాలుండవచ్చు. పల్లగా వున్నాడు. దృఢకాయుడు. కుడిచేతిమీద, విడుదుల మీద గాయాలున్నాయి. తెల్లని బనీను, తెల్లని చొక్కా తొడుక్కున్నాడు. ఖచ్చని అంచు వున్న తెల్లని ఖాదీ పైవంచె మీద అక్కడక్కడ నెత్తురు మరకలున్నాయి. శవం ప్రక్కన వున్న చేవంచీలో నాలుగు రూపాయల 90 పైసల రొక్కం ఉన్నది. టార్చిలైటు, వ్యవసాయ పనిముట్లు గూడా ప్రక్కన వున్నాయి. ముంజేతికి కట్టి ఉన్న ఒక పర్సులో 15 రూపాయల రొక్కం వున్నది. ఎప్పుడు చనిపోయింది, మరణానికి కారణం తెలియడం లేదు. సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ రాధ సహాయంతో ఆసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె.ఎస్. వ్యాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గూడూరు ఆస్పత్రికి పంపారు.

తుపాను తాకిడికి కొత్తగూడెం 'రోప్‌వే' విధ్వంసం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, నవంబరు 25 — మ్యూరేరు వడిమీద నుబ్బనవల్లి. పూనగూడెం గ్రామాలమధ్య 4లక్షల రూపాయల ఖర్చుతో పింగరేణి బొగ్గుగనుల యాజమాన్యం నిర్మించిన రోప్‌వే శనివారం నాడు వచ్చినతుపానుకు కొట్టుకుపోయింది. అంతేగాక 880 అడుగుల పొడవుఉండి, తుపానుకు కూలిన చెట్లు మ్యూరేలో కొట్టుకు వచ్చి రోప్‌వేను గుద్దుకోవడంవల్ల రోప్‌వే ధ్వంసమైంది.

బొగ్గు గనుల ప్రాంతీయ కమిషనర్, ఆఫీసులో పని చేసే 70 మంది ఉద్యోగులు తమ వేతనాల నుంచి తుపాను నిధికి విరాళాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు నిర్వాహక సంఘం కార్యదర్శి శ్రీ రామమోహనరావు తెలియజేశారు

కావలి తాలూకాలో 40 చెరువు కట్టలకు గండ్లు

కావలి, నవంబరు 25— కడచిన సంవత్సరం నవంబరులో రెండుసార్లు సంభవించిన పెనుతుపానుకు, ఈ సంవత్సరం గతనెల 31వతేదీన సంభవించిన తుపానుకు తీవ్రాతితీవ్రంగా నష్టపోయిన నెల్లూరుజిల్లా కావలితాలూకా రైతాంగం పదుమూడు మొన్నటి తుపానుదెబ్బతో పూర్తిగా విరిగిపోయాయని కావలవర్తకులు శ్రీ గొట్టిపాటి కొండయ్యనాయుడు తెలియచేశారు.

శ్రీగొట్టిపాటి కొండయ్యనాయుడు పేర్కొన్న ప్రకటన చేస్తూ ఇంకా ఈ విధంగా పేర్కొన్నారు:

"కావలి తాలూకా వ్యాప్తంగా 40 చెరువులవరకు గండ్లు పడినాయి. దాదాపు రెండు వేలకు పైబడిన గృహాలు దెబ్బతిన్నాయి. వేలాదిమంది నిర్వాసితులయ్యారు. అయినా ఇంతవరకు ప్రభుత్వం పరమైన చర్యలను ఏమీ ప్రారంభించలేదు.

గత సంవత్సరం తుపాను తాకిడికి నిర్వాసితులైన వేలాది మంది కావలి పట్టణ వాసులకు ప్రభుత్వం వెంగళరావు నగరులో పునరావాసం కల్పించినది. మొన్నటితుపాను ఈ వెంగళరావు నగరంపై తీవ్రమైన దుష్ప్రభావాలను చూపెట్టినది. అపరే అంతంత మాత్రం నామకార్థంగా వున్న అక్కడి పాకలన్ని నేలమట్టమయ్యాయి.

ఈ విషయంలో ప్రభుత్వం సత్వర సహాయక దర్యాప్తులను ప్రారంభించవలెనని, రైతాంగం వ్యవసాయ పెట్టుబడులకు బ్యాంకులద్వారా ఋణసౌకర్యాలు విస్తృత పరచవలెనని. పొగాకు పంటలకు పట్టిడీ ఎర్పరచవలెనని. పడిపోయిన, పాడయిపోయిన యింట్ల నిర్మాణానికి మరమత్తులకు ప్రభుత్వం ఉదారంగా ఆర్థికసహాయం చేయవలెనని, పాడయిన రహదారులు, చెరువుల మరమ్మత్తు కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని. కావలి తాలూకాను వెంటనే కరువుప్రాంతంగా ప్రకటించి కరువు నివారణ పనులను ప్రారంభించవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

లారీ బోల్తా: ముగ్గురి మృతి

భద్రాచలం, నవంబరు 25— భద్రాచలం, విశాఖపట్టణం రోడ్డుమీద అటవీశాఖకు చెందిన లారీ ఎడుగురాళ్ళపల్లి గ్రామంవద్ద ఒక మలుపు తిరుగుతుండగా మొన్న బోల్తాపడినదు గ్గురు అక్కడికక్కడే చనిపోయారు. అందుగురికి గాయాలు తగులగా భద్రాచలం ఆస్పత్రికి చేర్చారు. ఇందులో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి. డ్రయివర్ పారిపోయాడు. కూనవరం పోలీసు సబ్ ఇన్స్పెక్టరు కేసు దర్యాప్తుచేస్తున్నారు. తుపుమ అనే 22 సంవత్సరాల యువతి ఇక్కడ వంతెన మీదనుంచి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది.

లారీడికొనగా విద్యుచ్ఛక్తిబోర్డు ఉద్యోగి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, నవంబరు 25— ఇక్కడ పాలశీతలీకరణ కేంద్రానికి సమీపంలో మొన్న అటవీశాఖకుచెందినఒకలారీకొనగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన టి. ఈశ్వరయ్యనే వాచ్‌మన్ మృతిచెందాడు. ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిన అనంతరం అతను మృతి చెందాడు.

మోటర్ సైక్లిస్ట్ మృతి

ఇల్లెందుకు కాలుగు మైళ్ళ దూరంలో మొన్న ఒకమోటారుసైకిల్ చెట్టుకుడికొన్న సంఘటనలో దానిపై వస్తున్న జ్ఞానేంద్రన్ అను 25 సంవత్సరాల యువకుని తలకు బలమైన గాయాలై నాయి

అతనిని ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా అక్కడ అతను మృతి చెందాడు. అది మోటారుసైకిల్‌పై వస్తున్న అతని స్నేహితునికి స్వల్పంగా గాయాలైనాయి.

సంఘం కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్, నవంబరు 25— రాష్ట్ర టీచర్సు యూనియన్ చెన్నూరు సమితి శాఖ (ఆదిలాబాద్ జిల్లా) ఉపాధ్యాయులు ఇటీవల శ్రీ ఎస్. రాజశేఖర్ అధ్యక్షతన సమావేశమై చెన్నూరు శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ ఎ. దంప్రియ్య అధ్యక్షుడుగాను, శ్రీ ఆర్. నరసింహస్వామి కార్యదర్శిగాను, శ్రీ వయ్యిద్ మజహర్ హుస్సేన్ సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

కన్నీరు కార్చి లాభంలేదు
ఉదారంగా విరాళాలిచ్చి ఆదుకోండి

"అందాల ఆంధ్ర కోసాలపై ప్రశాంత సాగరం ప్రళయ భీకరంగా విరుచుకు పడింది. పంటలను నాశనం చేసింది. కొంపలను కూల్చింది. అన్నపూర్ణ అయిన ఆంధ్ర భూమిని స్మశాన భూమిగా మార్చింది. తుఫాను బాధితులను నిరాశ్రయులుగా చేసి కనీసం త్రాగడానికి నీరులేకుండా చేసింది"

తుఫాను బాధిత సహాయక నిధికి విరివిగా విరాళాలిచ్చి ఆదుకోమని మా విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్
6-2-12/1, సైఫాబాద్, హైదరాబాద్-500 004.

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, B-1-174, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్-500 004.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
పరిశ్రమ భవనం, బషీర్‌బాగ్ స్క్వేర్, హైదరాబాద్-500 029.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్
5-9-194, చిరాగ్ ఆలి లేన్, హైదరాబాద్-500 001.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ అండ్ టెక్నికల్ కన్సల్టన్సీ ఆర్గనైజేషన్ లిమిటెడ్, 10-2-289/21, శాంతినగర్, హైదరాబాద్-500 028.

డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్
చిరాగ్ ఆలి లేన్, హైదరాబాద్-500 001.

VOLTAS

జోలోన్®

కీటకసంహారి/తవిటిపురుగులనాశని

మీ ప్రతి పంట పెరుగుదలలో ప్రతి దశయందు ఈ క్రింద చూపబడిన హానికరమైన కీటకములనుండి రక్షణనిస్తుంది.

అకుముడత ఆకు ఎండు మరియు పొలాసు పురుగు

మచ్చల పురుగు, హీలియోథిస్, గులాబి పురుగు, దాసరి పురుగు, పొలుసు పురుగు మరియు ముక్కు పురుగు.

మచ్చల పురుగు, గులాబి పురుగు, హీలియోథిస్, ఆకుముడుత పురుగు, దాశరి పురుగు, మరియు ఇతర ఆకుతిను గొంగళి పురుగులు, ఎర్ర నల్లి, బూడిద నల్లి, ముక్కు పురుగు, పొలుసు పురుగు, ఆకు ముడత మరియు తవిటి పురుగు.

జోలోన్ ప్రతి పంటను రసం పీల్చే, ఆకుమడినే మరియు ప్రతి కాయలను నాశనముచేసే హానికరమైన కీటకముల నుండి శక్తి వంతముగా రక్షణ నిస్తుంది.

జోలోన్ చాల కాలము నిలిచి పని చేయుట వలన మరియు తెగుళ్లను శక్తివంతముగా అరికట్టుట వలన పాదుపు చేకూరుస్తుంది

జోలోన్ వివిధ క్రిమికీటకాల సహజ శత్రువులకు హానిచేయదు మరియు తేనెటీగలకు నిరపాయమైనది.

జోలోన్ 35% ఇసి మరియు 4% పొడి రూపములలో లభిస్తోంది.

మీ అవసరములకు మీ జోలోన్ డీలరును కలుసుకోండి.

®జోలోన్ రోన్-పౌలెంక్ ప్యాంక్ ఫ్రాన్స్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

జోలోన్‌ను జల్లండి క్రిమికీటకాల నుండి రక్షించండి.

వోల్టాస్ లిమిటెడ్ అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్ 87/డి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003 (ఆం.ప్ర)

దిగువవారినుండి లభించును : మైసూర్ ఇన్‌సెక్టిసైడ్ కంపెనీ (ఆంధ్ర) 26-6-18 వచ్చా పాపయ్య వీధి, గాంధీనగర్, విజయవాడ - 520003; మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర) 28/1165, సూనపల్లి స్టేషన్ రోడ్డు, నంద్యాల; మైసూర్ ఇన్‌సెక్టిసైడ్ కంపెనీ (ఆంధ్ర) 22, లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాదు - 500 001.

ట్రక్కులున్నవారి ఎంపిక

డన్‌లప్ ప్లస్ బార్

భారతదేశపు నం.1 నైలాన్ ట్రక్ టైర్

★ దాని కేసింగ్ ధృఢత్వం దాలా ఎక్కువ ప్రత్యేకమైన నక్కలాంటి షోల్డర్ మూలాన అది ఎంతో సురక్షితమైన దృఢమైన టైరు కాబట్టి తిరుగు ప్రయాణంలో అనవసరపు ఖర్చులు తగ్గుతాయి.

★ దానిలోని స్పెషల్ కాంపౌండ్ వల్ల ప్రారంభంలోనే అధిక గ్రిప్ మైలేజీ నిస్తుంది కాబట్టి ఖర్చులు పెరగవు.

★ రోడ్డు ఎగుడు దిగుడుగా వున్నాసరే శీతోష్ణపరిస్థితులను లెక్క చేయకుండా సాఫీగా బాగా పెట్టుంది కనుక అది సాటిలేని టైరు.

అందుకే డన్‌లప్ ప్లస్ బార్ అంటే మీకంత నమ్మకం విదేశ వాడకం దార్లకూ అదే నమ్మకం

ట్యూబ్ మరియు ఫ్లాప్ మీద చెక్కబడివున్న డన్‌లప్ పేరును చూడండి. అది అసలైనదని నిర్ధారణ చేసుకోండి.

డన్‌లప్

మంచివాటినే కొనండి, డన్‌లప్ టైర్లను కొనండి

DT/CAS-4/77 TEL

Printed and Publishd by K.L.N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-520010.
Editor : Nanduri Ramamohana Rao

ఆకాశవాణి

ఆదివారం, నవంబర్ 27

విజయవాడ

ఉ॥ 7-30 భక్తిగీతి రవద్యష్టి— పి. శేషయ్య కాశ్మీ సంస్కృతిక ప్రసంగం, 7-42 చిత్రతరంగిణి, 8-30 బొమ్మరిల్లు, మ॥ 1-30 రంగవల్లి, 2-10 వెలిది సుబ్బారావు: వేణువు, పి. హెచ్. కృష్ణమూర్తి మృదంగం, ఎం. ఎస్. బాబు: వయొలిన్, సా॥7-15 వెల్లూరు వ్యవసాయ పరిశోధనా స్థానం వాస్తవ చిత్రణ, 9-15 కుటీర పరిశ్రమలను గురించిన కార్యక్రమం, 9-30 గజాననరావుజోషి: వయొలిన్.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-15 జి.ఎస్. బాలసుబ్రహ్మణ్యం గానం. 8-30 వి.ఎస్. అనంతరావు : వీణ ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు. ఎ. మల్లికార్జున శర్మ: వయొలిన్. 9-46 చిత్రసీమ 10-00 మహమూద్ మీర్జా: సితార్, మ॥ 12-00 సంగీత. ఇందిర : వాద్యగోష్ఠితో గానం. 12.40 కార్మికులకు సామాజిక భద్రత-వేదుల జగన్నాథరావు ప్రసంగం. 1-30 యశోద-ఏకపాత్రాభినయం, స్వీయ కవిత, పాటలు, 2-10 పన్నా—నాటిక. 3-00 నాటకం సా॥ 5-30 లలిత సంగీతం మోహన్‌రాజు శివకామేశ్వరీదేవి, చిత్తరంజన్, 7-15 కోళ్ళమేత-చర్చ. నిర్వహణ: కె.వి.ఎస్. రావు 7-45 సంగీత పత్రికా కార్యక్రమం, కర్ణాటక సంగీతంలో వర్ణం- దాని ప్రాధాన్యం: శ్రీ పినాక పాణి ప్రసంగం, కర్ణాటక సంగీతం-కాళ్ళ ప్రస్తారం ఆకెళ్ళ మల్లికార్జున శర్మ. సోదాహరణ ప్రసంగం కర్ణాటక సంగీతంలో కీర్తన-దాని పాఠాంతరం-సంధ్యావందనం శ్రీనివాసరావు సోదాహరణ ప్రసంగం, 10 00 ఎ. సుబ్బారావు: గానం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-15 సుగమ సంగీత : పరోక్ భాస్కర్ పాంచ్

యువవాణి : ఉ॥ 7-10 ఆర్. చంద్రమౌళి:వీణ, 7-25 కుమారకృష్ణ ఆంగ్ల కవిత, సా॥6-15 వర్షాసా తెనె:గానం, 7-05 రూపకం

విశాఖపట్టణం

ఉ॥ 9-05 కె. రంగనాథం: వీణ, 9-36 సినిమాపాటలు, మ॥ 12-00 మధుమంజరి. 1-10 మధురిమ, సా॥ 7-15 మనవ్యవసాయ ప్రగతి-రూపకం, నిర్వహణ: వై. జి రెడ్డి 8-30 మహోరంజని.

కడప

సా॥6-30 అన్నమయ్య పదసంపదయ్య:డోలు, 6-25 చారిత్రక దేవాలయాలు-రూపకం, సమర్పణ: ఎ. శ్రీనివాసులు, 7-15 చేవ పిల్లల అభివృద్ధి పరిషత్: కె. సుబ్బారావు, పెట్టబ్యాంకులో ఆర్థిక పరిశీలన: కె ఆర్. చౌదరి ప్రసంగం, 8-40 చిత్రసీమ.

జిగ్గయ్యపేటలో రెండవ అంతర్‌జిల్లా బ్యాడ్మింటన్ పోటీలు

గుడివాడ, నవంబర్ 21— రెండవ అంతర్ జిల్లా బాలి బ్యాడ్మింటన్ పోటీలు వచ్చే నెల రెండవ వారంలో జగ్గయ్యపేటలో నిర్వహించనున్నట్లు ఆంధ్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్. గుడివాడ కార్యదర్శి శ్రీ కె విశ్వనాథశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎస్. ఆర్. ఆర్. షోషరిక్లబ్ ఈ పోటీలను నిర్వహిస్తుంది

బహుమతి ప్రధానోత్సవానికి విసీనవటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరవుతారు.

ఈ సందర్భంగా ఆంధ్ర ప్రాంతంలోని అన్ని జిల్లాల అసోసియేషన్ల కార్యదర్శులు జగ్గయ్యపేట. ఎస్. ఆర్. ఆర్. షోషల్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె బి రాజారావును సంప్రతిందవలయును.

మహిళ నామినేషన్

హైదరాబాద్, నవంబరు 25— రాష్ట్ర విద్యా శాఖ జాయింట్ సెక్రటరి డాక్టర్ (శ్రీమతి) డి.ఎం. డిసౌజాను శ్రీ ఆర్. వి. కృష్ణన్ సానంలో నాగార్జున యూనివర్శిటి సిండికేట్ సభ్యురాలిగా నామినేట్ చేస్తూ యూనివర్శిటి ఛాన్సలర్ ఒక గెజెట్ ప్రకటన చేశారు.

ఆగ్నేయ రైల్వే టెండర్లు

వాల్తేరు డివిజన్ యొక్క కె కె. లైన్‌లో సుకా స్టేషన్ వద్ద — టైపు — I క్వార్టర్లు 8 యూనిట్లు మరియు టైపు-II క్వార్టర్లు 1 యూనిట్ నిర్మించుటకుగాను పిలువేసిన టెండర్లు (టెండరు నోటీసు 4/77/KK/WAT/Engg) కోరబడుచున్నవి.

కాంట్రాక్టు యొక్క సుమారు విలువ రు. 86400/- ఎర్నెస్టుమని రు. 2160/-

టెండర్లు 17-12-77 తేదీ గం 15-00ల వరకు తీసుకోబడి అదేరోజు గం. 15 30 కు తెరవబడును.

టెండరు ఫారముల (మార్చుకొనుటకు వీలులేనివి) సెట్టు ఒకటికి రు. 10/- లు (వాపసు ఇవ్వబడినది) డివిజనల్ కాషియర్ అండ్ పే మాస్టర్. ఎస్. ఇ రైల్వే. వాల్తేరు వారికి లేదా వాల్తేరు డివిజన్‌లోని ఏ స్టేషనుమాస్టరుకైనా చెల్లించి అందు మీద పొందిన నగదు రశీదు దాఖలుచేసి. 17-12-77 తేదీ గం. 12-00ల వరకు దిగువ తెలియపరచబడిన కార్యాలయము నుండి టెండరు ఫారములు మరియు వివరాలు పొందవచ్చును.

రైల్వేలలో కాంట్రాక్టర్లుగా వ్యక్తిగతంగాగాని లేక సామూహికంగాగాని రిజిష్టర్డు అయిన విరుద్యోగులైన గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు-కోరబడిన టెండరు ఫారములు పొందిన పిమ్మట, ఒక లక్ష రూపాయల విలువ వరకు గల పనులకు వారు రేట్లు తెలియ పరచ వచ్చును

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్), వాల్తేరు

వర్గీకృత ప్రకటన

అమ్మకమునకు

మంచికండిషన్‌లో యున్న Remington Type writer అమ్మకమునకు కలదు వివరములకు:
C/O ANNAPOORNA Bldgs
Near Sarabaiah Foundry
Durgapuram Vijayawada-3



నేడే విడుదల
కళ్యాణ చక్రవర్తిలో





ప్రజల స్వాతంత్ర్య సమరయోధుడు ప్రసిద్ధి పొందినవాడు, ఆంధ్రప్రదేశ్ హేతువాది, ఉన్నతమానికి, మానవతావాదానికి మచ్చుపూసగా ప్రసిద్ధిచెందిన

శ్రీ కన్నెగంటి జగయ్య

గారు తమ 77వ ఏట 23-11-77న ఉదయం ఐతానగర్ స్వగృహమందు పరమపదించారు. వీరికి దక్షిణాది ప్రముఖ హేతువాదులందరితో సన్నిహిత సంబంధములు గలవు కారాగార శిక్షను అనుభవించి, ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షను, తామ్రపత్రములను త్యజించిన మహోన్నతుడు.

కన్నెగంటి సుశీల (కోడలు),
కోగంటి నాగేశ్వరరావు, చిదంబరయ్య, సుబ్బారావు—మనుమళ్లు,
కోగంటి శ్రీరామ్మ—మనుమరాలు

గోదావరి సేవింగ్ సిండికేట్

జీవితం గ్రూప్ స్కీమ్‌లో

సభ్యులుగా చేరవలెనన్న ఉత్సాహంతో మాకు వేలాది ఉత్తరములు వచ్చుచున్నవి కనుక వ్రతి గ్రామంలోను మాకు ఏజెంట్లు కావలసి వుంది. ఉత్సాహవంతులైన యువతీయువకులు, విద్యార్థిని విద్యార్థులు తక్కువ ఆదాయం గల వ్యాపారస్థులు L. I. C. ఏజంట్లు, చిట్‌ఫండ్ మరియు పార్టుటైముగా పనిచేయుటకు అవకాశం కలవారు రిటైరైన ఉద్యోగులు మా ఏజెంట్లుగా వ్యవహరించి మీ ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోండి. వెంటనే ఎజెన్సీ వివరములకై 0-15 పైసల పోస్టుకార్డుపై దిగువ తెలియపరచిన అడ్రసులకు వ్రాసి తెలుసుకొనండి

గమనిక : ఏజెంటుగా చేర్చవలసిన కనిస సభ్యుల సంఖ్య 15 మాత్రమే

రిజిస్టర్డు ఆఫీసు : గోదావరి సేవింగ్ సిండికేట్
L.I.C. ఎదురుగా, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి-533101. ఫోన్ 3383
రీజనల్ బ్రాంచి : గోదావరి సేవింగ్ సిండికేట్
ఎస్కిమో సెంటర్, గాంధీనగర్, విజయవాడ-520003.

7, డిసెంబరు 1977న
మా తిరుపతి గ్రూప్‌లో
మారు తప్పక విజేత కాగలరు

రు. 2,00,000 - రు. 1,00,000
లక్షలాది రూపాయిల బహుమతులు గెలుపొందండి!

మొదట వాయిదాగా రు. 28/-లు చెల్లించండి/ వంపండి పూర్తి స్కీముకు మీ చెల్లింపు పెట్టుబడి రు. 484/-లు మాత్రమే. డిసెంబరు 77 నుంచి తదుపరి 75 నెలలు వరకు బహుమతులు గెలుపొందేందుకు మీకు అవకాశాలు కలవు

పై బహుమతులలో మీరు ఏమీ గెలుపొందకపోయినా-స్కీము పూర్తిఅయిన వెంటనే మీ సేవింగ్స్ సొమ్ము మరియు ఆపైన ప్రత్యేక బోనసుగా రు. 200/- లు పొందగలరు.

పూర్తి వివరాలకు మీ సమీప బ్రాంచి లేక ఏజెంట్లను లేదా దిగువవారిని సంప్రతించండి/వ్రాయండి.

గుజరాత్ సేవింగ్స్
రిజినల్ ఆఫీసు :
6-1-761, బ్యాంక్ స్ట్రీట్ కోఠి,
న్యూ లాలీమహల్ హోటల్ ఎదురుగా,
హైదరాబాద్-500 001 సెలి : 57406
ఆంధ్రప్రదేశ్ అంతటా 28 బ్రాంచీలు

సినిమాలు అయిన వెంటనే 16" టివిలో బహుమతి కొరకు అడగండి.

శ్రీఅన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్